## పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రికి
## శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం పవన్

మొదటి పేజి తరువాయి

నారా చంద్రబాబు నాయుడుల నాయకత్వంలో పిఠాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకలకు పెంచడం ఈ అభివృద్ధి ప్రస్థానంలో ఒక భాగమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన ఉద్ఘాటించారు. "అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నాం" అని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. పిఠాపురంలో మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రి స్థాయిని పెంచుతున్నామని, దీనివల్ల స్థానిక ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పవన్ కళ్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ

మొదటి పేజి తరువాయి

తమ మద్దతు ఉంటుందని ప్రధానికి స్పష్టం చేశారు. మే 2వ తేదీన అమరావతి పునఃప్రారంభ పనులకు మోదీని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. లక్ష కోట్లకుపైగా వివిధ ప్రాజెక్టుల పనులకు మోదీతో శంకుస్థాపన చేయించేలా ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. వెలగపూడి సచివాలయం వెనుక వైపు 250 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో అమరావతి పునఃప్రారంభ పనులకు విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. దాదాపు 5 లక్షల మంది సభకు వస్తారని అంచనా వేస్తున్నారు. మోదీ రోడ్ షోలో దాదాపు 30 వేల మంది పాల్గొనేలా ప్రణాళికలు రూపొందించారు. లక్ష కోట్ల పనుల ప్రారంభానికి సూచికగా ప్రధాని మోదీ పైలాన్ ఆవిష్కరించనున్నారు. అమరావతి, ఏపీకి సంబంధించిన వివిధ అంశాలు ప్రధానితో చంద్రబాబు చర్చించారు.

## హైదరాబాద్‌లో 208 మంది పాకిస్థాన్ జాతీయులు...
## ఈ నెల 27లోగా వెళ్లిపోవాలి: తెలంగాణ డీజీపీ

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో 208 మంది పాకిస్థాన్ జాతీయులు నివసిస్తున్నారని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. నగరంలో ఉన్న పాకిస్థాన్ జాతీయుల వీసాలన్నీ రద్దు అయ్యాయని వెల్లడించారు. ఈ నెల 27వ తేదీలోపు వారు ఈ ప్రాంతం నుంచి నిష్క్రమించాలని హెచ్చరించారు. అటారీ సరిహద్దు ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమే తెరిచి ఉంటుందని పేర్కొన్నారు. ఈ నెల 30వ తేదీ తర్వాత దేశంలో ఎవరైనా ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నెల 27వ తేదీ నుంచి పాకిస్థాన్ వీసాలు పనిచేయవని స్పష్టం చేశారు. వైద్య వీసా కలిగిన వారికి ఈ నెల 29 వరకు మాత్రమే గడువు ఉందని తెలియజేశారు. దీర్ఘకాలిక వీసా ఉన్నవారికి ఈ నిబంధన వర్తించదని స్పష్టం చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్రం ఆదేశాల మేరకు నగరంలోని పాకిస్థాన్ జాతీయులకు డీజీపీ ఈ హెచ్చరికలు జారీ చేశారు.

## సోనియా, రాహుల్ లకు
## నోటీసులు ఇచ్చేందుకు కోర్టు నిరాకరణ

మొదటి పేజి తరువాయి

కూడిన సరైన పత్రాలను అందించాలని న్యాయస్థానం దర్యాప్తు సంస్థను ఆదేశించింది. "పూర్తిగా సంతృప్తి చెందే వరకు నేను అలాంటి ఉత్తర్వులు జారీ చేయలేను" అని న్యాయమూర్తి స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ దశలో విచారణను ఆలస్యం చేయవద్దని, నోటీసులు జారీ చేయాలని ఈడీ తరపు న్యాయవాది కోరినప్పటికీ, న్యాయస్థానం అందుకు అంగీకరించలేదు. ఈ మేరకు కేసు తదుపరి విచారణను మే 2వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు కోర్టు ప్రకటించింది. నేషనల్ హెరాల్డ్ కేసులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఏప్రిల్ 9వ తేదీన చార్జిషీట్ దాఖలు చేసిన విషయం విదితమే. సుమారు రూ. 5,000 కోట్ల మేర మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ ఈ చార్జిషీట్‌లో ఆరోపించింది. ఈ పరిణామం సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై క్రిమినల్ విచారణ ప్రారంభించే దిశగా ఈడీ వేసిన కీలక అడుగుగా పరిగణిస్తున్నారు. ఈడీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చార్జిషీట్‌లో ఐదుగురు వ్యక్తులు, రెండు కంపెనీలను నిందితులుగా పేర్కొన్నారు. వీరిలో గాంధీ కుటుంబానికి నియంత్రణ వాటా ఉన్న యంగ్ ఇండియన్ సంస్థతో పాటు, గాంధీ కుటుంబానికి సన్నిహితులుగా భావించే కాంగ్రెస్ ఓవర్సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా, సుమన్ దూబే వంటి వారు ఉన్నట్లు తెలుస్తోంది. మనీలాండరింగ్‌కు సంబంధించిన లావాదేవీలు, నిధుల మళ్లింపును ధృవీకరించే పత్రాలను కూడా ఈడీ కోర్టుకు సమర్పించినట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా ఈ కేసుకు సంబంధించి సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు దివంగత కాంగ్రెస్ కోశాధికారులు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్‌లను కూడా ఈడీ గతంలో పలుమార్లు ప్రశ్నించింది. వారి వాంగ్మూలాలను కూడా ప్రాసిక్యూషన్ ఫిర్యాదులో చేర్చినట్లు భావిస్తున్నారు. తాజాగా కోర్టు ఆదేశాలతో, ఈడీ అదనపు పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. మే 2న జరిగే విచారణలో తదుపరి పరిణామాలు వెల్లడి కానున్నాయి.

## రేవంత్ రెడ్డి శాంతి ర్యాలీ....
## పాల్గొన్న అసదుద్దీన్ ఒవైసీ

మొదటి పేజి తరువాయి

ఢిల్లీలో ఏఐసీసీ ముఖ్య నేతలు సమావేశమై చర్చించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో, డివిజన్ కేంద్రాల్లో శాంతియుత నిరసనలు, కొవ్వొత్తుల ప్రదర్శనలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఇచ్చిన పిలుపులో భాగంగానే తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ శాంతి ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు. కాగా, ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం వద్ద కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ సహా పలువురు జాతీయ నాయకులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి తమ నిరసనను తెలియజేశారు.

## మే 8న విశాఖ ఆర్కే బీచ్‌లో
## తలసేమియా బాధితుల కోసం రన్

ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 3కె, 5కె, 10కె పరుగు

బాధితులకు మద్దతు, భరోసా కల్పించడమే లక్ష్యం

విజయవాడలో ప్రకటించిన ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి

రన్‌లో పాల్గొని, రక్తదానం చేయాలని ప్రజలకు పిలుపు



తలసేమియా వ్యాధిపై అవగాహన పెంచడంతో పాటు, వ్యాది గ్రస్తులకు అండగా నిలిచేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ నడుం బిగించింది. ఇందులో భాగంగా మే 8వ తేదీన విశాఖపట్నం ఆర్కే బీచ్ రోడ్డులో 3కె, 5కె, 10కె రన్ నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువ నేశ్వరి వెల్లడించారు. ఈ కార్య క్రమానికి సంబంధించిన వివరాలను ఆమె విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ, తలసేమియా బాధితులకు మద్దతు తెలిపే గొప్ప లక్ష్యంతో ఈ రన్‌ను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని, తలసేమియా బాధితులకు తాము అండగా ఉన్నామనే భరోసా కల్పించాలని ఆమె పిలుపునిచ్చారు. "ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, విపత్తుల సమయంలో సహాయం, ఉపాధి కల్పన వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాం," అని ఆమె గుర్తు చేశారు. తలసేమియా వ్యాధి గురించి చాలా మందికి సరైన అవగాహన లేదని భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాధిగ్రస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఎన్టీఆర్ ట్రస్ట్ ఇప్పటికే 25 పడకల సామర్థ్యంతో ప్రత్యేకంగా ఒక తలసేమియా కేంద్రాన్ని ప్రారంభించిందని ఆమె వివరించారు. ఈ వ్యాధితో బాధపడే చిన్నారులకు ప్రతి నెలా క్రమం తప్పకుండా రక్త మార్పిడి చేయాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. మనం చేసే సేవా కార్యక్రమాల్లో రక్తదానం అత్యంత గొప్పదని నారా భువనేశ్వరి అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని సూచించారు. "తలసేమియా బాధితుల కోసం నిర్వహించే ఈ రన్‌లో పాల్గొని వారికి ధైర్యాన్ని ఇద్దాం. ఒక్క పరుగు వంద జీవితాల్లో వెలుగు నింపగలదు" అని ఆమె ఉద్ఘాటించారు. తలసేమియా రన్‌లో పాల్గొనడం ద్వారా బాధితులకు మానసిక స్థైర్యాన్ని అందించాలని ఆమె కోరారు.

# భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు

మొదటి పేజి తరువాయి



పాకిస్తాన్ పౌరుల వీసాలను రద్దు చేయడం, దౌత్య సంబంధాలను తగ్గించడం వంటి కఠినమైన చర్యలు తీసుకుంది భారత ప్రభుత్వం. సిమ్లా ఒప్పందాన్ని రద్దు చేస్తామని బెదిరించడం ద్వారా పాకిస్తాన్ కూడా ప్రతీకార చర్యలు చేపట్టింది. ఇటువంటి పరిస్థితిలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం దేశాల వైఖరి ఎలా ఉంటుందనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. ఎందుకంటే కొన్ని సార్లు వారి పాత్ర కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. సౌదీ అరేబియా, యూఏఈ, ఇండోనేషియా, ఈజిప్ట్ వంటి దేశాలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మన దేశ వైఖరిని సమర్థిస్తాయి. ఇండియా చేపడుతున్న చర్యలు ప్రపంచ భద్రతకు కూడా అవసరమని భావిస్తున్నాయి. ఈ దేశాల మద్దతు దౌత్యపరంగానే కాకుండా వ్యూహాత్మక, ఆర్థిక ప్రయోజనాలకు కూడా ముడిపడి ఉంది. ఈ దేశాల ప్రయోజనాలు ఇండియాతో ముడిపడి ఉన్నందున.. వీటి మద్దతు పూర్తిగా మనకే ఉండే అవకాశం ఉంది.

**సౌదీ అరేబియా..**

సౌదీ అరేబియా, భారత్ మధ్య ఇంధన భద్రత ఒక ప్రధాన సమస్య. సౌదీ అరేబియా నుండి ఇండియా ముడి చమురును దిగుమతి చేసుకుంటుంది. సౌదీ అరేబియా భారతదేశంలో మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధన వనరులలో పెట్టుబడులు పెడుతోంది. క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ 'విజన్ 2030'లో ఇండియా ముఖ్యమైన భాగస్వామి. అందుకే సౌదీ అరేబియా భారతదేశానికి వ్యతిరేకంగా ఉగ్రవాద కార్యకలాపాలను బహిరంగంగా ఖండిస్తోంది.

**యూఏఈ..**

గత దశాబ్దంలో యూఏఈ, భారతదేశం మధ్య సంబంధాలు చారిత్రాత్మక శిఖరాలకు చేరుకున్నాయి. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 85 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇండియా మూడవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి యూఏఈనే, అలాగే ఇండియా, యూఏఈకి రెండవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. ఇది కాకుండా, యూఏఈలో పెద్ద సంఖ్యలో భారతీయ కార్మికులు ఉన్నారు. వారి వల్ల రెండు దేశాలకు ప్రయోజనం చేకూరుతోంది. ఇటువంటి పరిస్థితిలో భారతదేశ భద్రతకు వ్యతిరేకంగా ఉన్న ఏ దేశంతోనూ యూఏఈ నిలబడదు.

**ఇండోనేషియా, ఈజిప్ట్..**

ఇండోనేషియా, ఈజిప్ట్ కూడా అనేక రంగాలలో భారతదేశంతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్నాయి. సముద్ర భద్రత, పర్యాటకం, ఆహార ప్రాసెసింగ్ రంగాలలో భారతదేశం ఇండోనేషియాతో సహకరిస్తోంది. ఇటీవల భారత ప్రభుత్వం ఈజిప్టుతో రక్షణ, విద్యలో కొత్త ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ దేశాలకు భారతదేశం ఒక పెద్ద మార్కెట్ మాత్రమే కాదు, స్థిరమైన, నమ్మకమైన భాగస్వామి కూడా.

**బంగ్లాదేశ్..**

బంగ్లాదేశ్ తటస్థంగా ఉండగలదు. దీనికి చాలా కారణాలు ఉన్నాయి. ప్రస్తుతం అక్కడ తాత్కాలిక ప్రభుత్వం అధికారంలో ఉంది. దాని అధిపతి మిస్టర్ యూనస్ నిరంతరం భారతదేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. కానీ ఈ విషయంలో భారతదేశాన్ని వ్యతిరేకించగల లేదా పాకిస్తాన్‌కు మద్దతు ఇవ్వగల ధైర్యం బంగ్లాదేశ్ చేయలేదు. అందుకే బంగ్లాదేశ్ తటస్థ పాత్ర పోషించే అవకాశం ఉంది.

టర్కీ.

టర్కీ వంటి దేశాలు తటస్థంగా ఉండటానికి ప్రయత్నించవచ్చు. టర్కి సాంప్రదాయకంగా పాకిస్తాన్‌కు మద్దతుదారుగా ఉన్నప్పటికీ, ఇటీవలి కాలంలో ఇండియాతో వాణిజ్యం, పర్యాటక రంగంలో పెరుగుదల కారణంగా ప్రత్యక్ష ఘర్షణను నివారించాలని కోరుకుంటోంది. టర్కి ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే ఒత్తిడిలో ఉంది. రెండు దేశాల మధ్య యుద్ధం వస్తే.. ఏ దేశానికి మద్దుతుగా నిల్చున్నా.. వారికి అంతర్జాతీయంగా ఇబ్బందిలు కలిగే అవకాశం ఉంది.

ఖతార్..

ఖతార్ పరిస్థితి కూడా టర్కీలానే అలాగే ఉంది. ఖతార్‌లో పెద్ద సంఖ్యలో భారతీయులు పనిచేస్తున్నారు. రెండు దేశాలు గ్యాస్, ఇంధన రంగంలో ముఖ్యమైన ఒప్పందాలను కలిగి ఉన్నాయి. అదనంగా, ఖతార్ ప్రపంచ మధ్యవర్తిగా తన పాత్రను కొనసాగించాలని కోరుకుంటుంది, కాబట్టి ఒక దేశానికి బహిరంగంగా మద్దతు ఇవ్వడం దాని దౌత్య స్థానాన్ని బలహీనపరుస్తుంది. అందువల్ల, ఖతార్ వంటి శక్తులు ఈ సంక్షోభంలో సమతుల్య విధానాన్ని అనుసరించవచ్చు.

ఆఫ్ఘనిస్తాన్..

ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ మధ్య సంబంధాలు చాలా కాలంగా దెబ్బతిని ఉన్నాయి. ఆఫ్ఘనిస్తాన్‌లో అభివృద్ధి ప్రాజెక్టులలో ఇండియా పెట్టుబడులు పెట్టింది. ఇది రెండు దేశాల మధ్య సహకారాన్ని పెంచింది. అదే సమయంలో భారతదేశం ప్రతి క్లిష్ట సమయంలోనూ ఆఫ్ఘనిస్తాన్‌కు అండగా నిలిచింది. కాబట్టి పాకిస్థాన్‌కు ఆఫ్ఘనిస్తాన్ అస్సలు మద్దతు తెలిపే అవకాశమే లేదు. ఇక పోతే.. పాకిస్తాన్‌కు ఇప్పటి వరకు ఏ దేశం కూడా బహిరంగ మద్దతు ఇవ్వలేదు. ఉగ్రవాదంపై భారతదేశం తీసుకుంటున్న చర్యలను అంతర్జాతీయ సమాజం అర్థం చేసుకుంది. ఉగ్రవాదంపై పాకిస్తాన్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఇది పాకిస్తాన్ దౌత్య స్థానాన్ని బలహీనపరుస్తుంది. ఈసారి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ మద్దతును కూడగట్టడంలో భారత్ విజయం సాధించిందని చెప్పవచ్చు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, జపాన్ వంటి దేశాలు భారతదేశ వైఖరికి మద్దతు ఇచ్చాయి. అయితే చైనా మాత్రం పాకిస్థాన్‌కు కాస్త హెల్ప్ చేసే ఛాన్స్ ఉంది.

## వారిని వెతికి వెనక్కి పంపండి..
## అన్ని రాష్ట్రాల సీఎంలకు అమిత్ షా కీలక ఆదేశం..!

మొదటి పేజి తరువాయి

తమ తమ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్తానీ పౌరులందరినీ గుర్తించి, వారు త్వరగా పాకిస్తాన్‌కు తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన ముఖ్యమంత్రులను కోరారు. అధికారులతో సమావేశం తర్వాత హోంమంత్రి ఈ పెద్ద నిర్ణయం తీసుకున్నారు. పహల్గామ్ దాడి తరువాత పాకిస్తాన్‌పై కేంద్రం కఠిన నిర్ణయాలకు సిద్ధమయ్యింది. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా స్వయంగా ఫోన్ చేశారు. పాకిస్తాన్ పౌరులను గుర్తించి వెనక్కి పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పాకిస్తానీయుల అన్ని వీసాలను కేంద్రం రద్దు చేసినట్లు గుర్తు చేశారు. తాత్కాలిక వీసాలను కూడా రద్దు చేశారు. దేశవ్యాప్తంగా అక్రమంగా ఉంటున్న పాక్ పౌరులను గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో పాక్ పౌరులపై పోలీసులు నజర్ పెట్టారు. పాక్ పౌరుల వివరాలు సేకరించారు. హైదరాబాద్‌లో 208 మంది పాక్ పౌరులు ఉన్నట్టు గుర్తించారు. రెండు రోజుల్లో పాక్ వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో హైఅలర్ట్ ప్రకటించి, వారిని వెనక్కి పంపేందుకు చర్యలు చేపట్టింది తెలంగాణ పోలీస్ శాఖ. గురువారం(ఏప్రిల్ 24) ముందుగా, ఏప్రిల్ 27 నుండి పాకిస్తాన్ పౌరులకు జారీ చేసిన అన్ని వీసాలను రద్దు చేస్తున్నట్లు భారతదేశం ప్రకటించింది మరియు పాకిస్తాన్‌లో నివసిస్తున్న భారతీయ పౌరులు వీలైనంత త్వరగా తమ దేశానికి తిరిగి రావాలని సూచించింది. వీసాలను రద్దు చేయాలనే నిర్ణయం ఇప్పటికే హిందూ పాకిస్తానీ పౌరులకు జారీ చేసిన దీర్ఘకాలిక వీసాలకు వర్తించదని, వారి వీసాలు చెల్లుబాటులో ఉంటాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. రెండు రోజుల క్రితం బుధవారం(ఏప్రిల్ 23), ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో జరిగిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో, పాకిస్తాన్‌పై అనేక కఠినమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. పాకిస్తాన్ జాతీయులకు భారతదేశం జారీ చేసిన అన్ని



చెల్లుబాటు అయ్యే వీసాలను ఏప్రిల్ 27 నుండి రద్దు చేస్తామని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. అలాగే, పాకిస్తాన్ పౌరులకు జారీ చేసిన వైద్య వీసాలు ఏప్రిల్ 29 వరకు మాత్రమే చెల్లుబాటులో ఉంటాయి. భారతదేశంలో నివసిస్తున్న పాకిస్తానీ పౌరులందరూ వారి వీసా గడువు ముగిసేలోపు దేశం విడిచి వెళ్లాలని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. దీంతో పాటు, భారత పౌరులు కూడా పాకిస్తాన్‌కు వెళ్లవద్దని, పాకిస్తాన్‌లో ఉన్న భారతీయ ప్రజలు త్వరగా తమ దేశానికి తిరిగి రావాలని సూచించారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి కారణంగా రెండు దేశాల మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ దాడిలో 28 మంది మరణించారు. అంతకుముందు, నవంబర్ 26, 2008న ముంబై ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశం కఠినమైన చర్యలు తీసుకుంది. పాకిస్తాన్ పౌరులకు వీసా సేవలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.

## అప్పుడు కూడా నాకు పౌరుషం
# రాకపోతే నేను తెలంగాణ బిడ్డనే కాదు

మొదటి పేజి తరువాయి

తెలంగాణ ప్రజలకు అండగా ఉంటుందని, వచ్చే 2, 3 దశాబ్దాల పాటు కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాలే ఉంటాయని, మన గళం, బలం, దళం గులాబీ దండు అని బీఆర్?ఎస్ ?కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. బీఆర్?ఎస్? పార్టీ రజతోత్సవ వేళ 'ఈటీవీ భారత్?' ముఖాముఖిలో పలు అంశాలపై ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో, కేంద్రంలో బీఆర్?ఎస్? నిర్ణయాత్మక పాత్ర పోషించాల్సిన అవసరాన్ని పార్టీ రజతోత్సవ సభ స్పష్టం చేస్తుందని కేటీఆర్? అన్నారు. కేసీఆర్‌కు ఎప్పుడు, ఏం మాట్లాడాలో తెలుసునని, ఆయన సందర్భానుసారంగా మాట్లాడతారని తెలిపారు. ప్రస్తుత సీఎం ఇప్పటికీ ప్రతిపక్షంలో ఉన్నట్లే మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. పరిపాలనను గాలికొదిలేసి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పిందే వాళ్లు, మరి 500 రోజులు గడిచినా వాటి గురించి తాము మాట్లాడొద్దా? అని ప్రశ్నించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా, సొంతంగానే పోటీ చేస్తామని, జాతీయ రాజకీయాల్లో ఒక ప్రయత్నం చేశామని, ఎదురుదెబ్బ తగిలిందని గుర్తు చేశారు. మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వా?త సందర్భాన్ని బట్టి జాతీయ స్థాయిలో కూడా విస్తరిస్తామని, తెలంగాణ సత్తా దేశం మొత్తం తెలుసుకోవాలనే ఆలోచన తప్పెలా అవుతుందని కేటీఆర్ అన్నారు.

ప్రశ్న : తొలుత ఉద్యమంలో, తర్వాత 2 దఫాలు అధికారంలో, గత 16 నెలలుగా ప్రతిపక్ష పాత్రలో ఉన్నారు. రజతోత్సవంలోకి అడుగు పెట్టిన ఈ సందర్భంలో ఒక్కసారి సింహావలోకనం చేసుకుంటే ఎలా అనిపిస్తోంది ? 24 సంవత్సరాల పాటు ఒక పార్టీ విజయవంతంగా నిలదొక్కుకోవడం, రాణించడం, ప్రజాదరణ పొంది ఇంత దీర్ఘకాలం ఉండడమనేది అరుదైన విషయమే. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో ఇప్పటివరకు ఇది 2 పార్టీలకే సొంతం. ఒకటి నందమూరి తారక రామారావు స్థాపించిన టీడీపీ అయితే, రెండోది కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమ పార్టీగా అవతరించిన టీఆర్?ఎస్? (ఇప్పటి బీఆర్?ఎస్?). ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాలనే ఆశయంతో ఒక పార్టీగా 2001 ఏప్రిల్ 27న టీఆర్?ఎస్? ఏర్పడింది. ఇన్నేళ్లలో ఎన్నో ఎదురు దెబ్బలు, ఎన్నెన్నో అవమానాలు, అనుమానాలు, వీటన్నిటినీ అధిగమిస్తూ ఎన్నో గొప్ప విజయాలు సాధించాం. వీటితో పాటు చాలా బాధాకరమైన సందర్భాలు కూడా గుర్తున్నాయి. తెలంగాణ కోసం పిల్లలు ఆత్మబలిదానాలు చేసుకుంటున్నప్పుడు కేసీఆర్ ఎన్నోసార్లు వెక్కి వెక్కి ఏడ్చిన సందర్భాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా చాలా మందికి ఎన్నో అనుమానాలు ఉండేవి. వీళ్లు రాష్ట్రాన్ని నడపగలుగుతారా? అని. వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ వ్యవసాయ విస్తీర్ణం, తలసరి ఆదాయం, పారిశ్రామికీకరణ, సంక్షేమంతో పాటు రైతుబంధు, ఇంటింటికీ నల్లా నీరు వంటి అద్భుత పథకాల అమలు ద్వారా అధికార పార్టీగా తనదైన ముద్ర వేయగలిగింది. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీగా కూడా సమర్థ పాత్ర పోషిస్తోంది బీఆర్?ఎస్?. అన్నింటికీ మించిన విజయం, పతాక స్థాయి సన్నివేశం ఏంటో చెప్పాలంటే కేసీఆర్ నిరాహార దీక్ష ఫలితంగా 2009 సంవత్సరం డిసెంబరు 9న తెలంగాణ ఏర్పాటుపై వచ్చిన ప్రకటన. అది సాకారమై పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందిన రోజు ఈ రెండింటినీ మించిన ఉత్కృష్టమైన సందర్భాలు నాకు అయితే ఇంకేమీ తోచడం లేదు.

ప్రశ్న : ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా-ఈ, కాళేశ్వరం కమిషన్, ధరణి, విద్యుత్ ఇలా పలు అంశాలపై విచారణ ప్రక్రియలు కొనసాగుతున్నాయి?

కేటీఆర్? : ఇవన్నీ కక్ష సాధింపు చర్యలే. ఆధారం లేని అడ్డగోలు మాటలే. ఒక్కటంటే ఒక్కటన్నా ఆధారాలు ప్రజల ముందు పెట్టారా? ఫార్ములా-ఈ విషయంలో లైవ్ టీవీల ముందు లైడిటెక్టర్ పరీక్షకు సిద్ధమని చెప్పా. ముఖ్యమంత్రిపై కూడా ఏసీబీ కేసు ఉంది కదా. నాతో పాటు ఆయన కూడా లైడిటెక్టర్ పరీక్షకు సిద్ధమా? ప్రజలు ఎవరు నిజం చెబుతున్నారో చూస్తారు.

ప్రశ్న : మీరు సీఎంని ఉద్దేశించి మాట్లాడుతున్న భాషపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి?

కేటీఆర్? : సీఎం స్థాయిలో ఉండి ఆయన పదవికి తగని విధంగా మాట్లాడినప్పుడు ఆయన భాషలోనే సమాధానం చెప్పాల్సి వస్తుంది. వారు కేసీఆర్‌పై చేస్తున్న దుర్భాషలు వింటూ మేం స్పందించకుండా ఉంటామా? నేను బీఆర్?ఎస్? కార్యకర్తను, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిని మాత్రమే కాదు. కేసీఆర్ కుమారుడిని. నా తండ్రిని అన్న తరువాత కూడా నాకు పౌరుషం లేకపోతే నేను తెలంగాణ బిడ్డనే కాదు.

ప్రశ్న : అభివృద్ధికి అడ్డుపడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దించేసే కుట్ర పన్నుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారు?

కేటీఆర్? : కాంగ్రెస్ ప్రభుత్వం ఈ 16 నెలల్లో చేసిన అభివృద్ధి లేదు. మేం అడ్డుకున్నదీ లేదు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా భూములు గుంజుకుంటాం. వారి ఇళ్లు కూలగొడతామంటే, హెచ్‌సీయూ భూముల్లో విధ్వంసం చేస్తుంటే, ప్రజలు, రైతులు, విద్యార్థులు మా దగ్గరకు వస్తే మేం స్పందించాం. రేవంత్ రెడ్డి సీఎంగా ఈ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు ఉండాలి. ఎందుకంటే ఇంతటి విధ్వంసకర పరిపాలన చూసిన తర్వాత మరో 20 సంవత్సరాల వరకూ కాంగ్రెస్‌కు ఎవరూ ఓటేయరు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే ఆలోచన మాకు లేదు.

ప్రశ్న : ప్రధాన ప్రతిపక్షనేత కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకపోవడాన్ని ఎలా సమర్థించుకుంటారు?

కేటీఆర్? : తెలంగాణ రాష్ట్రానికి కృష్ణా జలాల్లో నష్టం జరుగుతున్నప్పుడు కేసీఆర్ నల్గొండ బహిరంగ సభలో గర్జిస్తే ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకున్న విషయం నిజం కాదా? కేసీఆర్ వయసును, స్థాయిని కూడా చూడకుండా దుర్భాషలాడే సీఎం ఉన్నప్పుడు ఆ దూషణలను వినడానికి శాసనసభకు రావాలా? ఈ సీఎం, కాంగ్రెస్? ప్రభుత్వం మమ్మల్నే తట్టుకోలేకపోతున్నారు. ఇక కేసీఆర్ వస్తే వాళ్లు అసెంబ్లీ నుంచి పారిపోయే పరిస్థితి వస్తుంది.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



## అమూల్యకు ఎకరం పొలం మంజూరు చేసిన పల్నాడు జిల్లా కలెక్టర్



పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 25. 593 మార్కులతో నరసరావుపేట డివిజన్ లో మొదటి స్థానం గా పల్నాడు జిల్లాలో మూడో స్థానంలో నిలిచిన నాదెండ్ల మండలం జడ్.పి.హెచ్.ఎస్ తూబాడు విద్యార్థిని అమూల్యనుఅభినందించడంతోపాటు, ఎకరం పొలమును పల్నాడు జిల్లా కలెక్టర్ అమ్మాయి తండ్రికి మంజూరు చేశారు.

నరసరావుపేట డి ర్ ఓ మరియు ర్ డి ఓ తక్షణమే అప్రూవల్ చేయడం జరిగింది.

ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివిస్తే పుస్తక జ్ఞానంలోని మార్కులతో పాటు, సమాజంలో గౌరవము పెరుగుతుంది. ప్రభుత్వ బడులను ఉపాధ్యాయులను బలోపేతం చేస్తే. సాధారణ వ్యక్తితో పాటు జీవిత గుణ పాఠాలను కూడా నేర్పిస్తాము.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్





పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 25. శుక్రవారం ఉదయం పలనాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు కారంపూడి వద్ద మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కూలీలకు అవసరమైన మౌలిక వసతులు మరియు వైద్య సదుపాయం ఉంచారా లేదా అడిగి తెలుసుకున్నారు. లేబర్ మొబైల్ జేషన్ జాగ్రత్తగా చేయాలన్నారు. ఫిబ్రవరి-2025 వరకు వేతనాలు అందాయా లేదా వివరాలు అడిగి తెలుసుకున్నారు. మార్చి నెలకు సంబంధించి నిధులు రెండుమూడు రోజులు లో ఇవ్వడం జరుగుతుందన్నారు. సోమవారం నాటికి ఫారం ఫాండ్స్ ప్రతి ఒక్క ఫీల్డ్ అసిస్టెంట్ ప్రారంభించాలని లేనిచో వారి పైన మరియు సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం పశువులకు ఎండ తీవ్రత దృష్ట్యా దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన నీటి తొట్టెలను పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు. నీటి తొట్ల ఏర్పాటులో ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం ఏర్పాటు చేయాలని ఎటువంటి వక్రీకరణలు ఆమోదించబడమన్నారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి మురళీకృష్ణ, పిడి డ్వామా సిద్ధి లింగమూర్తి మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని సందర్శించి , నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే,

పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 25. మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం మరసపెంట గ్రామానికి చెందిన జరపల గాంధీ నాయక్ మాతృమూర్తి జరపాల ద్వలిబాయ్ అనారోగ్యంతో మరణించగా, వారి పార్థివ దేహాన్ని పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి , పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు.



## పెహల్ గమ్ మృతులకు నివాళులర్పిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన



జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి
జీలుగుమిల్లి, ఏప్రియల్-25,

దేశం మొత్తాన్ని కంటతడి పెట్టించిన జమ్మూ కాశ్మీర్ పెహల్గామ్ లో ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి సంతాపం వ్యక్తం చేస్తూ మండల కేంద్రం జీలుగుమిల్లి రామన్నపాలెం దాసు సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వొత్తులు ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా దాసు సేవా సంఘం నాయకులు పాముల వరప్రసాద్, నేలటూరి సత్యం మాస్టారు మాట్లాడుతూ పెహల్గామ్ లో అతి దారుణంగా, అన్యాయంగా పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడం హేయమైన చర్య అని అభివర్ణించారు. భారతదేశ శాంతి సహనాలకు మారుపేరు అని అన్నారు. ఇలాంటి పిరికిపందల చర్యలకు దేశం భయపడదని అన్నారు. ఇంత దారుణానికి ఒడికట్టిన ఉగ్ర మూకలకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఉర్ల బాబి, గడ్డం పండు, జెట్టి సత్యనారాయణ, బట్టు కృష్ణ, పాముల లక్ష్మి, కళ్యాణి, నరసింహారావు పోలుకొండ, వీర్నాల విద్యాసాగర్, నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## మానవహారం నిర్వహించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు





జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ఏప్రిల్ -25 ఏలూరు జిల్లా/ జీలుగుమిల్లి మండలం: జమ్ము కాశ్మీర్ - పహేల్గమ్ లో ఉగ్రవాది దాడికి బలైన భారతీయులకు శాంతి చేకూరాలని, తీవ్రవాద మూకలను తరిమే కొట్టాలని నిరసిస్తూ ఈరోజు మ్మెల్యే క్యాంపు కార్యాలయం మరియు జీలుగుమిల్లి మండల జంక్షన్ లో మానవహారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము కూటమి మండల నాయకులు, కార్యకర్తకు, తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి పట్టణం లో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో



జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 25 వ్యవసాయ యాంత్రీకారణ పథకం కార్యక్రమం లో పాల్గొన్న చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆయనతో పాటు పాల్గొన్న నియోజకవర్గ నాలుగు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు వ్యవసాయశాఖ అధికారులు

## ముస్లింలకు అండగా మేముంటాం
## మైనార్టీల సంక్షేమం మా ధ్యేయం.. మాజీ మంత్రి విడదల రజిని

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 25, చిలకలూరిపేట: వక్ఫ్ సవరణ చట్టాన్ని తక్షణమే రద్దుచెయ్యాలని కోరుతూ వివిధ ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలో జరిగిన నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి విడదల రజిని పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చెయాలంటూ డిమాండ్ చేస్తున్న ముస్లిం మైనార్టీ వర్గాలకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. వక్ఫ్ సవరణ చట్టంను లోకసభలో, రాజ్యసభలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని ఉభయసభల్లో ఈ సవరణ చట్టానికి వ్యతిరేకంగా తమ పార్టీ ఓటు వేసిందని,సుప్రీం కోర్టులో కూడా ఈ వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిటీషన్ దాఖలు చేసిందని తెలిపారు. ముస్లింలకు



తెలుగుదేశం పార్టీ తీరని ద్రోహం చేసిందని మాజీ మంత్రి విడదల రజిని ఆగ్రహించారు. తెలుగుదేశం పార్టీ ముస్లింల చేత ఓట్లు వేయించుకుని వెన్నుపోటు పొడిచిందని నిప్పులు చెరిగారు.వక్ఫ్ సవరణ చట్టంపై తెలుగుదేశం పార్టీ దొంగ నాటకాలు ఆడుతుందని ఆగ్రహించారు. నిజంగా తెలుగుదేశం




పార్టీకి ముస్లింల పైన ప్రేమ ఉంటే సవరణ చట్టం పైనసుప్రీంకోర్టునుఆశ్రయించాలనిడిమాండ్చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుంది
## కేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి



పాలసముద్రం,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 25:- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుంది అనికేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు.శుక్రవారం పాలసముద్రంలో నాసిన్ వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలలో కేంద్ర మంత్రులు పాల్గొన్నారు.పాలసముద్రం లోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ ఇన్డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ అకాడమిలో 75వ ఇండియన్ రెవిన్యూ సర్వీసెస్పాసింగ్ఔట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి హాజరయ్యారు. రెండవసారి నాసిన్ అకాడమీకి వచ్చిన మంత్రి పరేడ్ ను పరిశీలించి,ట్రైనీ ఐపీఎస్ ల నుంచి గౌరవవందనం స్వీకరించారు.అనంతరం ట్రైనీ ఆఫీసర్లకు బంగారు పథకాలను అందించారు.



ఈ సందర్భంగా మంత్రి పంకజ్ చౌదరి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోదేశంఅభివృద్ధిపథంలో నడుస్తోందన్నారు. స్టార్టప్ ఇండియా,స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్ర యోజన పథకాలు ప్రవేశపెట్టి పేద బలహీనవర్గాల యువతి యువకులకు ఉపాధి కల్పించడమే ముఖ్య ఉద్దేశంగా పని చేస్తుందన్నారు. 2047 నాటికి వికసిత భారత్ ద్వారా భారతదేశ దిశా దశ నిర్దేశాన్ని మార్చడమే ముఖ్య ఉద్దేశమని పంకజ్ చౌదరి తెలిపారు.ప్రపంచ స్థాయి వసతులు కలిగిన ఈ నాసిన్ అకాడమీలో రెండవ బ్యాచ్ లో42 మంది అధికారులు ఉన్నారు వీరులు 25 మంది పురుషులు,17 మంది మహిళా అధికారులు ఉన్నారు,వీరిలో రాయల్ గవర్నమెంట్ ఆఫ్ భూటాన్ చెందినవారు 5 మంది అధికారులు ఉన్నారు.రెండవ బ్యాచ్ అధికారుల పాసింగౌట్ పారెడ్ కి హాజరు



కావడం సంతోషంగా ఉందన్నారు.మన మిత్ర దేశమైన భూటాన్ అధికారులు కూడ ఇక్కడ ట్రైనింగ్ కావడం ఇరు దేశాల మైత్రికి దోహద పడుతుందన్నారు.ప్రధానమంత్రి నరేద్ర మోదీ భారతదేశఅభివృద్ధి,యువతకోసంఎన్నో ఆకర్షణీయ పథకాలు ప్రవేశపెట్టారన్నారు.సేవభావం,దేశ భక్తితో విధులు నిర్వహించాలి అని ప్రధానిమోదీ భావనను మనసులో ఉంచుకుని తమ తమ విధుల్లో ప్రతిభ చాటాలన్నారు.పాలసముద్రంలోని ఈ అకాడమీ నిర్వహణలో ఛైర్మెన్ సంజయ్ కుమార్ అగ్రవాల్, డైరెక్టర్ జనరల్ డా.సుబ్రహ్మణ్యం యొక్క పాత్ర కీలకమన్నారు.భవిష్యత్తులో మరింత మంది సమర్థత కలిగిన అధికారులు దేశ సేవ చేయడం కోసం ఈ అకాడమీ నుంచే రావడంజరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో సి బి ఐ సి బోర్డు మెంబర్,అరుణ నారాయణ,గుప్త,తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన
## పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఐపిఎస్.

పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 25. పల్నాడు జిల్లా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు శుక్రవారం నరసరావుపేటలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ - పెండింగ్ కేసులను హేతుబద్ధంగా విశ్లేషించి తగ్గించాలని సూచించారు.

పోలీస్ స్టేషన్ లను ఆశ్రయించే బాధితులతో మర్యాదపూర్వకంగావ్యవహరించి,సున్నితమైనభాషతో మాట్లాడాలని, వారితో మమేకమై సమస్యలను ఓపిగ్గా విని, ఫలితంగా బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించాలని పోలీస్ అధికారులకు సూచించారు.

మహిళలు, బాలికలు, చిన్నారుల ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, వారికి సంబంధించిన కేసుల విచారణ సమయంలో తప్పనిసరిగా మహిళా పోలీస్ అధికారి గాని, సిబ్బంది గాని ఉండేటట్లుగా చూసుకోవాలని సూచించారు.

"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్దిష్ట సమయంలోగా చర్యలు చేపట్టి, పోర్టల్ లో డాక్యుమెంట్లను అప్లోడ్ చేయాలన్నారు. పోక్సో కేసులు, మహిళల పై జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ప్రాపర్టీ కేసులు, మిస్సింగ్ కేసులు మొదలైన కేసుల దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలని మరియు సదరు నేరాలు అరికట్టే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండే విధంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని, వేగ నియంత్రకాలు ట్రాఫిక్ సూచనలను తెలిపే సైన్ బోర్డులను, అవసరమైన చోట స్టాఫ్ బోర్డు లను ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేయాలని సూచించారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలి. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.








జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై ప్రతిరోజు దాడులు నిర్వహించాలన్నారు.

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని పూర్తిస్థాయిలో కట్టడి చేస్తే నేరాలు కూడా తగ్గే అవకాశం ఉందన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిటిషన్లు, ఫోక్సో కేసులు, గ్రేవ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, చీటింగ్ కేసులు, 174 సిఆర్.పీసి కేసులు, మిస్సింగ్ కేసులు, , గంజాయి, నాటుసారా ల కట్టడికితీసుకోవలసినచర్యలగురించి సమీక్షించారు.

జిల్లా ఎస్పీ అధికారులతో మాట్లాడుతూ 112 ఎమర్జెన్సీ నెంబర్ల నుండి వచ్చు కాల్స్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వాటి పట్ల నిర్లక్ష్యం వహించకుండా వెనువెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించాలన్నారు. కాల్ వచ్చిన సమయం మరియు సంఘటన స్థలానికి చేరుకున్న సమయాన్ని పరిగణలోకి తీసుకొని నిర్లక్ష్యంగా స్పందించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అధికారులను హెచ్చరించారు. రౌడీలు, సస్పెక్ట్ లు,పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. వారి ప్రవర్తన ఎలా ఉంది, వారు కొత్త వ్యక్తులను ఎవరినైనా కలుస్తున్నారా, ఏదైనా నేరానికి పాల్పడే అవకాశం ఉంటుందా వంటి సమాచారాన్ని సేకరించుకోవాలన్నారు

గంజాయి అక్రమ రవాణా,క్రయ విక్రయాల పై కఠినంగా వ్యవహరించాలన్నారు

జిల్లాలో ఎక్కడైనా గంజాయి ను అమ్మేవారు ఉంటే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో నాటుసారా తయారీ, క్రయ విక్రయాలు పై నిఘా ఉంచి వాటిని ఎప్పటికప్పుడు అరికట్టాలని, ఆ ప్రదేశాలలో కార్డన్ అండ్ సెర్చ్ లు, దాడులు నిర్వహించాలన్నారు. గతంలో నాటుసారా సంబంధిత కేసులలో బైండోవర్ చేసిన వ్యక్తులు మరలా పట్టుపడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. విచారణ దశలో ఉన్న కేసులను సాంకేతిక పరిజ్ఞాన్ని, వృత్తి నైపుణ్యాన్ని ఉపయోగించి వేగవంతంగా దర్యాప్తు చేసి సంబంధిత కోర్టులో ఛార్జ్ షీట్ వేయాలన్నారు. కోర్టులో ట్రైల్ సక్రమంగా జరిగే విధంగా సంబంధిత డిఎస్పీ, సిఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు స్వయంగా పర్యవేక్షించుకోవాలన్నారు.

సాక్షులు సరైన రీతిలో నిర్భయంగా న్యాయమూర్తి ఎదుట సాక్ష్యం చెప్పేవిధంగా తర్ఫీదు ఇవ్వాలన్నారు. నిందితుడికి కోర్టు శిక్ష విధించినప్పుడే మనం బాధితులకు సరైన న్యాయం చేసినట్లు అవుతుందన్నారు.

ఈ నెలలో యడ్లపాడు మరియు చిలుకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ లోని కేసులలో కోర్టు శిక్షలు విధించడం జరిగింది. శిక్షలు పడటానికి కృషి చేసిన చిలకలూరిపేట రూరల్ సీఐ, ఎడ్లపాడు ఎస్ఐ మరియు చిలకలూరిపేట రూరల్ ఎస్సై లను ఎస్పీ అభినందించారు.

ఈ సమావేశంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పి అడ్మిన్ జె.వి.సంతోష్, నరసరావుపేట డిఎస్పి కే. నాగేశ్వరరావు , సత్తెనపల్లి డిఎస్పి ఎం.హనుమంతరావు , ఆర్ఐ లు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి ఎద్దడి రానీయొద్దు: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- గుడివాడ హెడ్ వాటర్ వర్క్స్ లో పర్యటించిన ఎమ్మెల్యే...
ఎమ్మెల్యే రాము కృషితో...అందుబాటులోకి వచ్చిన పాత ఎస్.ఎస్ ట్యాంక్
- గుడివాడలో అభివృద్ధి పనులు,శానిటేషన్ మెరుగుపై అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే...
- ప్రస్తుత వేసవి సీజన్లో గుడివాడ ప్రజలు త్రాగునీటి ఎద్దడి ఎదుర్కోకుండా అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని
- గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.





జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్. 25.

గుడివాడ పట్టణంలోని హెడ్ వాటర్ వర్క్స్ ను అధికార యంత్రాంగంతో కలిసి ఎమ్మెల్యే రాము శుక్రవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త, పాత సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో మోటార్ల ద్వారా నీటిని నింపే ప్రక్రియను పరిశీలించారు.
ట్యాంకులో నీటి సామర్థ్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అదనపు మోటర్లు ఏర్పాటు చేసి,వేగవంతంగా ఎస్.ఎస్ ట్యాంకుల్లో నీటిని నింపాలని అధికారులకు సూచించారు.
అనంతరం పట్టణ అభివృద్ధి, శానిటేషన్ మెరుగు, తదితర ప్రజా సమస్యలపై పురపాలక సంఘ కార్యాలయంలో..అధికార యంత్రాంగంతో ఎమ్మెల్యే రాము సమావేశం అయ్యారు.
ఈ సందర్భంగా పలు అంశాలపైఅధికారులతో ఎమ్మెల్యేరాము మాట్లాడారు.
శానిటేషన్ మెరుగు, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడంపై అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడారు.... వేసవిలో ప్రజలకు నీటి సమస్య రాకుండా చూడడానికి అనేక రకాల చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మున్సిపల్ అధికార యంత్రంగామంతా నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు
కొత్త ఎస్ఎస్ ట్యాంకుతో పాటుగా, పాత ఎస్ఎస్ ట్యాంక్ అందుబాటులోకి రావడంతో...1485 మిలియన్ లీటర్ల నీటిని నిల్వ చేసే వేసులుబాటు లభించిందన్నారు.రాబోవు మూడు నెలలు ప్రజలకు త్రాగునీటికొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. రాబోవు రోజుల్లో గుడివాడలో ట్యాంకర్లు లేకుండా ప్రజలకు త్రాగునీరు అందించడమే తన లక్ష్యమన్నారు.
ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం, రోడ్ల అభివృద్ధి, పరిసరాల పరిశుభ్రత, డ్రైనేజీల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు.
త్వరలో గుడివాడలో రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే రాము తెలిపారు. రాష్ట్రం నుంచే కాక కేంద్రం నుంచి కూడా నిధులు సాధించేందుకుఅన్నివిధాలుగాప్రయత్నిస్తున్నామన్నారు. గుడివాడ అభివృద్ధిపై రాబోవు రోజుల్లో ప్రజలు మంచి న్యూస్ వింటారని ఎమ్మెల్యే రాము చెప్పారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని... ప్రజల సహకారంతో స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు కృషి చేస్తున్నాననిఎమ్మెల్యేవెనిగండ్ల రాము ఉద్ఘాటించారు.
ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, అసిస్టెంట్ కమిషనర్ పీ. శ్రీనివాసరావు, ఎ.సి.పీ వి. ఏసుబాబు ,ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రసాద్, డీఈలు వరప్రసాద్,సతీష్ చంద్ర,శివాజీ, ఏ. ఈలు షేక్ రఫీ ,రాజేష్,మేనేజర్ జీ.టి నాయుడు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# చింతలపూడి విద్యార్థిని కానూరు పూజిత పదో తరగతిలో అద్భుత విజయం

జనసముద్రం న్యూస్
చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్25

చింతలపూడి స్థానిక గవర్నమెంట్ స్కూల్లో పదో తరగతి చదువుతున్న కానూరు పూజిత ఇటీవల వెలువడిన 10 వ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది.
ఆమె 600 మార్కులకు గాను ఏకంగా 585 మార్కులు సాధించి పాఠశాలకే గర్వకారణంగా నిలిచింది.
ఈ సందర్భంగా చింతలపూడి ఇన్స్పెక్టర్ సి.హెచ్. రాజా శేఖర్ , ఎం. ఈ . ఓ కిరణ్ బాబు ఎస్.ఐ.



కుటుంబరావుపూజితనుప్రత్యేకంగాఅభినందించారు.
చదువులో ఆమె చూపిన శ్రద్ధ, పట్టుదల అభినందనీయమని వారు కొనియాడారు. అలాగే, పాఠశాల అధ్యాపక బృందం కూడా పూజితను అభినందిస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.
పూజిత సాధించిన ఈ ఘన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు.
ఆమె తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే ఈ విజయం సాధ్యమైందని పూజిత తెలిపింది. తన భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతానని ఆమె ధీమా వ్యక్తం చేసింది.

# పామిడిలో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 25 (పామిడి)

పామిడి పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమంను నిర్వహించారు. ఆయనతో పాటు తనయుడు పామిడి మరియు గుత్తి పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ తో కలసి ప్రజాదర్బార్ కార్యక్రమంను నిర్వహించారు. ప్రథమంగా జమ్మూకాశ్మీర్ పెహల్గామ్ లో జరిగిన ఉగ్ర దాడిలో మరణించిన 28మందికి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిముషాలు మౌనం పాటించడం జరిగింది. అనంతరం పామిడి పట్టణం మరియు మండలం నుండి వచ్చిన ప్రజలతో సమస్యల వినతులను అర్జీల రూపంలో స్వీకరించారు, ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ప్రజలు తమ భూమి సమస్యలు గాని, డ్రైనేజీ



కాలువలు, సీసీ రోడ్లు మరియు విద్యుత్ సమస్యలు, పెన్షన్ సమస్యలు, నీటి సమస్యలు ఇలా వివిధ సమస్యలు తనకు అర్జీల ద్వారా వినతిపత్రాలు సమర్పించారని వాటిని ప్రభుత్వం తో మాట్లాడి కచ్చితంగా అన్ని సమస్యలను పరిష్కారం చూపిస్తామని తెలిపారు. పామిడిలో మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని లాయర్ సురేష్ నాయక్ ఎమ్మెల్యేకు పామిడిలో ఫైర్ స్టేషన్ అలాగే బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో 30 పడకల నుండి 50 పడకలకు మార్చాలని, జగనన్న కాలనీకి పక్కా రాస్తాను ఏర్పాటు చేయాలని, ఎస్టీ కుల కమిటీ భవన నిర్మాణానికి 20 సెంటు స్థలాన్ని కేటాయించాలని, స్మశానవాటికలు లేని గ్రామాలను మండల వ్యాప్తంగా రామ గ్రామానికి మధ్య బీటీ రోడ్లు వేయాలని వినతి పత్రం ద్వారా ఆయన కోరారు,ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ, మండల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు మండల స్థాయి అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

# ఉగ్రవాదులు లేని భారతదేశంగా మనందరం కలిసి ఏర్పరుచుకోవాలి







- ముష్కరులను మట్టుపెట్టాలి
- పాకిస్తాన్ డౌన్ డౌన్
- బయటి దొంగల కంటే ఇంటి దొంగలతో జాగ్రత్త వహించాలి
- అన్ని పార్టీల ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లె మూడు రోడ్ల కూడలి నందు మానవహారం

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 25

లక్కిరెడ్డిపల్లె మూడు రోడ్ల కూడలి నందు అన్ని పార్టీలు అన్ని హిందూ సంఘాలు కలసి మానవహారంగా భారీ ర్యాలీ గా కాశ్మీర్లో జరిగిన మతోన్మాద దుశ్చర్య కు శాంతియుతంగా కొవ్వొత్తులు చేతపట్టి పాకిస్తాన్ డౌన్ డౌన్, ముష్కరులను ఏరివేయాలి, ఉగ్రవాదం నశించాలి, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేసుకుంటూ మానవహారంగా శాంతి ర్యాలీ నీ నిర్వహించారు
ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ వేణుగోపాల్ రాజు బిజెపి కృష్ణయ్య మాట్లాడుతూ బయట దొంగల కంటే ఇంటి దొంగలతో జాగ్రత్త వహించాలని పాకిస్థాన్లో ఉండే ఉగ్రవాదుల కంటే కాశ్మీర్లో ఉన్నటువంటి ఉగ్రవాదులతోనే ప్రమాదమని తెలియజేశారు అలాంటి వారిని గుర్తించి వారందరినీ వేరిపారాయాలని తినేదానికి తిండి లేకపోయినా
పాకిస్తాన్ మేమిద్దం చేస్తామని ప్రగల్బాల్ పలుకుతుందని ప్రధానమంత్రి మోడీ మన సైన్యానికి ఒక్క సరిగా చేస్తే ప్రపంచ పటంలో పాకిస్తాన్ అనేదే లేకుండా చేస్తారని తెలియజేశారు 2001లో పార్లమెంట్ మీద దాడి చేసిన మన హిందూ బంధువులను ఎన్నో సంవత్సరాల నుంచి ఎన్నో రకాలుగా చంపేస్తున్న మన వాళ్లు మాత్రం శాంతి శాంతి అనుకుంటూ ఉన్నారని వాళ్లలాగే మనం కూడా ఒకటి రెండుసార్లు చేస్తే వారికి ప్రాణం విలువ తెలియ వస్తుందని తెలియజేశారు భారతదేశ మొత్తం అన్ని ప్రాంతాల్లో కులాలు, మతాలకు సంబంధం లేకుండా అందరూ కూడా నిరసన కార్యక్రమాన్ని చేస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని పాకిస్థాన్కు తగిన బుద్ధి చెప్తారని ప్రజలందరూ ఆశిస్తున్నారు ఇప్పటికే సింధు నది జలాలను ఆపివేయడం తో పాకిస్తాన్లో ప్రజల చేతనే చీకొట్టిచ్చే విధంగా మన మోడీ చేస్తున్నారని తెలియజేశారు మతోన్మాద ఉగ్రవాదులు ఓన్లీ హిందువులు మాత్రమే చంపడం అనేది పిరికిపంద చర్యని వక్తలు తెలియజేశారు
ఇలాగే హిందువులంతా యూనిటీగా ఉంటే ఎలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉంటారని తెలియజేశారు 28 మందిని ఒకేసారి చంపడం అనేది చాలా బాధాకరమైన విషయమని చనిపోయిన వారి యొక్క కుటుంబాలు చిన్నాభిన్నం అయిపోయి ఉంటాయని వారందరినీ ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు
ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు అన్ని హిందూ సంఘాలు అన్ని పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, డిస్ట్రిక్ట్ ప్రోహినబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీవు) ,

జనసముద్రం న్యూస్ చింతలపూడి ఏప్రిల్25

ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారం చింతలపూడి ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో చింతలపూడి మండలం లోని నాగిరెడ్డిగూడెం గ్రామము లో రాబడిన విశ్వాసనీయ సమాచారము ప్రకారము నాటు సారాయి స్థావరాలు పై గ్రామ వీఆర్వో మరియు గ్రామ మహిళా పోలీస్ సమక్షంలో చేసిన దాడుల లో వడిత్యా లక్ష్మీ అను మహిళ తప్పించుకొని పారిపోగా , తన ఇంట్లో నాటు సారాయి బట్టి ను కనుగొని , తనకు సంబంధించిన ప్లాస్టిక్ డ్రమ్ము లో (100) లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి ,(15) లీటర్ల నాటు సారాయి ను స్వాధీన పరచుకొని , ఆ మహిళ పై పరారీ కేసు నమోదు చేయడమైనది!
అలాగే చింతలపూడి మండలం లోని పాత నాటు సారాయి కేసులలో నిందితుడు గా ఉన్న భూక్యా గోపి ను



చింతలపూడి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట 129 బిఎన్ చట్టం ప్రకారం హాజరు పరచి , బైండ్ ఓవర్ నమోదు చేయడమైనది!
ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ. అబ్దుల్ ఖలీల్ , మరియు సిబ్బంది పాల్గొన్నారు అని చింతలపూడి సి. ఐ.పి.అశోక్ తెలిపినారు!


# యు.కె పర్యటన పూర్తిచేసుకుని నియోజకవర్గానికి విచ్చేసిన చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్



జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్25
చింతలపూడి క్యాంప్ ఆఫీస్ లో కలిసి దుశ్శాలువ కప్పి, అనంతరం పూల బొకే అందజేసి ‘ స్వదేశాగమన శుభాకాంక్షలు‘ తెలియజేసిన ఐటీడిపి చింతలపూడిని యోజక వర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ బోడా అనీష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు, పరిశ్రమలస్థాపనద్వారానియోజకవర్గంలోనిరుద్యోగాన్ని రూపుమాపడమేలక్ష్యంగా చింతలపూడి నియోజకవర్గానికి పెట్టుబడుల కోసం యూ.కే వెళ్లి, తమకోసం 24ఐ7 రోజులు అహర్నిశలు శ్రమిస్తుండడంతో, నియోజకవర్గ నిరుద్యోగ యువత అందరూ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని అనీష్ అన్నారు.

# పెనిగలపాటి. మౌనిష్ చౌదరి పుట్టినరోజు పేదల పండుగ

## పేద వికలాంగుడికి నగదు విరాళం , పేద విద్యార్థులకు పెద్దలకు పాదరక్షలు వితరణ, భారీ అన్న సంతర్పణం.



ఓబులవారిపల్లి: జనసముద్రం, న్యూస్ ఏప్రిల్ 25

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చిన్నఓరంపాడు గ్రామపంచాయతీ గ్రామ పెద్దలు కొమ్మి పెంచలయ్య నాయుడు వీరి కుమార్తె హిమబిందు అల్లుడు నరసింహులు నాయుడు నరసింహనాయుడు హిమబిందు దంపతుల కుమారుడు మౌనిష్ తమ్ముడు నితీష్ సింహ మౌనిష్ చౌదరి, నితీష్ సింహ అన్నదమ్ముల మేనమామ ప్రముఖ ఎన్నారై ట్రాన్స్పోర్ట్ అధినేత నాగినేని రమేష్ నాయుడు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చేరుకొని వారి చేతుల మీదుగా ఎంతోమంది చిన్నారులకు బాల బాలికలకు దివ్యాంగులకు ,దివ్యాంగ పురుషులకు,దివ్యంగ మహిళలకు, వృద్ద పురుషులకు, వృద్ధ మహిళలకు, మరియు బాటసారులకు, ఆకలి తీర్చిన గొప్ప దానగుణం మనవత్వంచాటుకున్న కొమ్మి. పెంచలయ్య నాయుడు, మనవడు, మౌనీష్ చౌదరి ,నితేష్ చౌదరి, ఎన్. ఆర్. ఐ . పెనిగలపాటీ.నరశింహులునాయుడు, హిమబిందు, దంపతుల హిమబిందు వారి తండ్రి ముఖ్య అతిథులుగా కొమ్మి. పెంచలయ్య నాయుడు మనవడు మౌనిష్ పుట్టిన రోజు సందర్భంగా వారి చే తులుమీదుగా అందరికి భారీ అన్నదాన కార్యక్రమంలో అందరికీ వడ్డించి గొప్ప మానవత్వం చాటుకున్నారు నిరుపేద దివ్యాంగ కుటుంబానికి నగదు సహాయం 16 మంది విద్యార్థులకు పెద్దలకు పాదరక్షలు వితరణ చేసి కొమ్మి. పెంచలయ్య నాయుడు మనవడి ముద్దుల మనవడు పుట్టినరోజు సందర్భంగాగొప్పదయాదాతృ హృదయం చాటుకున్నారు.

# ఉగ్రవాదులకు బుద్ధి చెప్పాలి:సుండుపల్లిలో భారీ ర్యాలీ



సుండుపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 25

ముస్లిం మైనార్టీలు శుక్రవారం సుండుపల్లెలో ర్యాలీ నిర్వహించి కాశ్మీర్లో జరిగిన ఘటన బాధాకరమని మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, మృతుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.
తీవ్రవాదులను మట్టుబెట్టాలని డిమాండ్ చేశారు. పిరికిపంద చర్యగా అభివర్ణించారు.
ఉగ్రవాదాన్ని ఉక్కు పిడికిలితో అణిచివేయాలని డిమాండ్ చేశారు.
ఎదురుగాపోరాడలేకటూరిస్టులనుహతమార్చడం బాధాకరమన్నారు.
ఇలాంటి సంఘటన జరగకుండా ఉగ్రవాదులను బుద్ధి చెప్పాలన్నారు.

# పామిడి ప్రభుత్వఆసుపత్రి కి “108 అంబులెన్స్” మంజూరు చేయాలని కోరిన జనసైనికులు



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 25 ( పామిడి)

పామిడి మండలంలో దాదాపుగా 50,000 మంది పైగా ఉన్నారు. పామిడి పట్టణ ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్ మాత్రం లేదు కావున ఎమర్జెన్సీ ప్రాబ్లంస్ కి వచ్చినప్పుడు అనంతపూర్ కి వెళ్లాలంటే ప్రభుత్వ అంబులెన్స్ రావాలంటే పెద్దవడుగూరు నుంచి రావాలి లేద గార్లదిన్నె నుంచి రావాలి దీన్ని గుర్తించి జనసేన పార్టీ నాయకులు శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ధనంజయ,వడ్డే రాము,సూర్యనారాయణ,నక్కల రామాంజనేయులు,సూర్య ప్రకాష్, సిద్దు, ఎన్నో ఓబులేష్, సీనప్ప, రాజు, రోషన్ జమీర్, తదితరులు పాల్గొన్నారు

# కేటిఆర్ ని కలిసిన ఉప్పల వెంకటేష్



జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్:

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన:
మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ . ఉప్పల వెంకటేశ్
హైదరాబాద్ నందిని నగర్ లోని కల్వకుంట్ల తారక రామారావు. నివాసంలో .నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులతో కలిసి కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల వెంకటేష్.
ఈ సందర్భంగా కేటీఆర్ ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ గురించి పలు సూచనలను సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో.
డిసిసిబి.డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, ఓరుగంటి వెంకట్ రెడ్డి,దారమోని గణేష్,బుచ్చిబాబు,మాడుగుల మండలం యువకుడు తెలగమల్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత పై ప్రత్యర్థులు వేట కొడవళ్ళతో మూకుమ్మడి దాడి





జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 25, వెల్దుర్తి మండలం: పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామంలో టీడీపీ నేత పై ప్రత్యర్థులు వేట కొడవళ్ళతో మూకుమ్మడి దాడి కలకలం రేపింది. గుండ్లపాడు గ్రామానికి చెందిన ఉప్పుతోళ్ళ శ్రీను భార్య తో కలిసి బైక్ మీద వెళ్తున్నప్పుడు ప్రత్యర్థులు వేట కొడవళ్ళతో దాడి చేశారు. మా బజార్ లో టీడీపీ ఫ్లెక్సీ ఎందుకు కట్టావంటూ శ్రీను పై మూకుమ్మడి దాడి చేసి రెండు కాళ్ళు నరికారు. ఇటీవల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఫ్లెక్సీల ఏర్పాటు విషయంలో వివాదమే ఈ దాడికి దారి తీసిందని తెలుస్తోంది.

## ఉగ్రదాడి ఖండిస్తూ జనసేన ఆధ్వర్యంలో మానవహారం

జనసముద్రం న్యూస్ కుకునూర్:ఏప్రిల్ 25

జమ్ము కాశ్మీర్ లోని బైసరన ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఈ దుశ్చర్యను ఖండించి, మృతులకు సంతాపం తెలియచేశారు.

జనసేన పార్టీ పక్షాన మృతులకు సంతాపం తెలియచేస్తూ మూడు రోజులపాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

అందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాలు మేరకు స్థానిక మండల జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం నిరసన కార్యక్రమం చేపట్టి మానవహారం నిర్వహించారు.

అనంతరం యుగంధర్ మాట్లాడుతూ ఉగ్రవాదం ను పూర్తిగా అంతమందించాలని మతం కనుక్కొని మరి మారణ హోమం సృష్టించిన వారికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తగిన బుద్ధి చెప్తుందన్నారు. పార్టీలకు అతీతంగా ఉగ్రవాద చర్యలను ఖండించాల్సిన అవసరం




ఎంతైనా ఉందన్నారు.ఇలాంటి డాడీ చెయ్యాలి అనే ఆలోచనకూడా రాకుండా కూకటావేళ్ళతో పెగిలించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు..

ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్, ఉపాధ్యక్షులు మంత్రి గోపాల కృష్ణ,మోదుంపురపు వెంకన్నబాబు, సీనియర్ నాయకులు తాండ్ర రవి ప్రసాద్, చల్ల కోటి నాయుడు, గ్రామ కన్వినర్ లు గాడిద వెంకటేశ్వర్లు, నూకల వినోద్, రఫీ, సీతరామయ్య,రాఘవ,ధనుస్వామి,సాయి,

గంధం నాగరాజు, బాబు తదితరులు పాల్గొన్నారు

## ఉగ్రవాదులను ఉరితీయాలి



జనసముద్రం న్యూస్ ప్రతినిధి పి శ్రీనివాస్:

జమ్ముకశ్మీర్లోని అనంత్నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైనరాస్. ఉగ్రవాదులు నరమేదానికి పాల్పడి 26 మంది పర్యాటకులను హతమార్చిన ఉగ్రవాదులను ఉరితీయాలని కోరుతూ శుక్రవారం అమనగల్. జామియా మజీద్ , ముస్లిం మైనార్టీ ల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. నమాజు అనంతరం పట్టణంలో శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. హిందుస్థాన్ జిందాబాద్,.. పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు ఉగ్రవాదులను ఉరితీయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జామియా మజీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ మాసూమ్, అబ్దుల్ ఖలీల్, సయ్యద్ ఖలీల్, జహంగీర్, నయుం, జబ్బార్, ఎంఏరహీం, ఎంఏ కలీం, అలీమ్, కలీం, అల్తాఫ్, మజీద్ ఖురేషి, అజ్జు, చాంద్, అహ్మద్, జహంగీర్ పాషా,ఇస్మాయిల్, ఆరిఫ్, అసద్, అమీర్ పాషా, రావూఫ్, షాబు, తదితరులు పాల్గోన్నారు.

## నూతన వధూవరును ఆశీర్వదించిన బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా

(ఏప్రిల్.25) జనసముద్రం న్యూస్

భువనగిరి మున్సిపాలిటీలోని పాలక స్టేట్ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ రాఘవపురం గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి దొంతిరెడ్డి ప్రమోదిక - విజయ్ రెడ్డిల రిసెప్షన్‌కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి.ఈ వివాహ వేడుకలో కొలను దేవేందర్ రెడ్డి,మాజీ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు గోరుకంటి బాలచందర్, మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి జంగారెడ్డి,బద్ధం శేఖర్ రెడ్డి,గుంటిమీద అశోక్,దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జక్కినగేష్,బియ్యకిషోర్‌గౌడ్,రాగిజగదీష్,బిక్షపతి,



జనార్దన్ రెడ్డి,దశరథ రెడ్డి,అబ్బతి యాదగిరి,బిఆర్ఎస్ రాఘవపురం నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం



- **రైతుల మేలుగురించి ఆలోచించే నాయకుడు మన ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం**
- **మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్**

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతుల సౌకర్యార్థం ధాన్యం కుప్పలను ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డునగల స్థలం వినియోగించుకోవడానికి అనుమతి ఇప్పిచ్చినందుకు చొప్పదండి రైతులు హర్షం వ్యక్తం చేస్తూ నేడు వ్యవసాయ మార్కెట్ యార్డులో చొప్పదండి నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తురి మహేష్ మాట్లాడుతూ 24 గంటలు రైతుల మేలు గురించే ఆలోచించే నాయకుడు మన ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం గారు రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అని మన కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం లోనే రైతన్నలు ఎక్కువ ఆనందంగా స్వేచ్ఛగా జీవిస్తారు అలానే చొప్పదండి మార్కెట్ యార్డును కూడా చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం గారి సూచనల మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ మార్కెట్ యార్డుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మేము ముందుకు సాగుతున్నం అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిలుక సంజీవ్, కొత్తపెల్లి నవీన్ కుమార్, జక్కుల అనిల్ పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, పత్తిపాక నరేష్, చుప్ప శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం 28న కలెక్టరేట్ ముందు సిపిఎం ధర్నా

- **రుద్రవెల్లి మూసి బ్రిడ్జి,బీబీనగర్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి,గూడూరులో అండర్ పాస్ నిర్మించాలి**
- **సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.25)

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-

అర్ధాంతరంగా ఆగిపోయిన రుద్రవెల్లి మూసి బ్రిడ్జిని,జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలకు గురవుతున్నప్పటికీ బీబీనగర్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేసే విషయంలో కానీ,గూడూరులో అండర్ పాస్ ఏర్పాటు చేసే విషయంలో కానీ కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలునిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు.శుక్రవారం రోజున కందాడి దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశం అనంతరం 28 న కలెక్టరేట్ ముందుజరుగుధర్నాకుసంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ప్రభుత్వం16మాసాలు గడిచిపోయినప్పటికీ




ఇచ్చినహామీలనునెరవేర్చేకాడాపూర్తిగావిఫలమైందని అన్నారు.జాతీయ రహదారిపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తక్షణమే బీబీనగర్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిని,గూడూరులో అండర్ పాస్ కు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని అన్నారు.

బీబీనగర్ మండలంలోని రాయరావుపేట సర్వేనెంబర్ 178 లో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు.ఆరు నెలల్లో పూర్తి చేయాల్సిన రాఘవపురం నుండి ఎర్రబెట్టె తండా వరకు బీటీ రోడ్డు రెండు సంవత్సరాలు పూర్తయినా రోడ్డు పూర్తి చేయలేదని అన్నారు.సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని వెంటనే బీటీ రోడ్డును నిర్మించాలని అన్నారు.మాదారం నుండి సిరివేణికుంట వరకు బీటీ రోడ్డు పనులు చేస్తామని శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యేనేటికీపనులుప్రారంభించలేదన్నారు.బీబీనగర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మధ్యలో ఉన్న డంపింగ్ యార్డ్ ను జనావాసాలకు దూరంగా ఇతర ప్రాంతానికి తరలించాలని అన్నారు.ఇందిరమ్మ కాలనీ,రంగాపురం,లెప్రసీ కాలనీ,బీబీనగర్ లో ఇంటి పన్ను వసూలు చేసి ఆన్ లైన్లో నమోదు చేయకుండానిర్లక్ష్యాన్నిప్రదర్శిస్తున్నగ్రామపంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,మండల కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ ఉమర్,నాయకులు బండారి శ్రావణ్ కుమార్,మేకల బాబు,మాదారం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్రోల్ అయిన న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలి

- **కార్పస్ ఫండ్ ను రు.500 కోట్లకు పెంచాలి**
- **చనిపోయిన న్యాయవాదులకు రు.10 లక్షల డెత్ బెనిఫిట్ ఇవ్వాలి**
- **ఐలు జిల్లా అధ్యక్షులు,జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా.బొల్లెపల్లి కుమార్ డిమాండ్**

యాదాద్రి భువనగిరి జిల్లా

(ఏప్రిల్.25)జనసముద్రం న్యూస్ భువనగిరి:-

ఎన్రోల్ అయిన న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని,కార్పస్ ఫండ్ ను రూ.500 కోట్లకు పెంచాలని,చనిపోయిన న్యాయవాదులకు రు.10 లక్షల డెత్ బెనిఫిట్ ఇవ్వాలని ఆల్ ఇండియా లాయర్స్‌యూనియన్(ఐలు)జిల్లాఅధ్యక్షులు,యాదాద్రి భువనగిరి జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా.బొల్లెపల్లి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున ఐలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు భువనగిరిలో న్యాయవాదులసమస్యలనుపరిష్కరించాలని,ప్రభుత్వం నుంచి రావలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని"సంతకాల సేకరణ " కార్యక్రమాన్ని నిర్వహించినారు.

ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2019 జూన్ వరకు మాత్రమే హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు జారీ చేశారని ఆ తర్వాత వేలాది మంది న్యాయవాదులు ఎన్రోల్ అయినప్పటికీ వారికి కార్డులు జారీ చేయలేదని అన్నారు.కార్డులు ఉన్నవారుకూడా ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందకఅనేకఇబ్బందులుఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు.తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ ట్రస్టులో





రూ.100 కోట్లు కార్పస్ పండుపై వచ్చే వడ్డీని హెల్త్ కార్డులకు కేటాయిస్తున్నారని,చనిపోయిన వారి పేరున కూడా ట్రస్టు ప్రీమియం చెల్లించడంతో ఇన్సూరెన్స్ కంపెనీలు లాభాలు పొందుతున్నాయని న్యాయవాదులు మాత్రం నష్టపోతున్నారని అన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వము బార్ కౌన్సిల్ నుంచి ట్రస్ట్ ప్రతిసంవత్సరము న్యాయవాదులుగా కొనసాగుతున్న జాబితాను తెప్పించుకొని ప్రీమియం చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం రూ.2 లక్షల మాత్రమే ఉన్న బీమా సౌకర్యం వైద్య ఖర్చులు కూడా సరిపోవడం లేదని అన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం ఈ బీమాను రు.10 లక్షలకు పెంచాలని కోరారు.న్యాయవాదుల తల్లిదండ్రులకు హెల్త్ కార్డుల సౌకర్యం లేనందున వెంటనే వారందరికీ సౌకర్యం కల్పించాలని సూచించారు.

హెల్త్ కార్డుల ద్వారా చాలా రకాలైన జబ్బులకు వైద్యం అందడం లేదని ప్రసవంతో పాటు అన్ని రకాల చికిత్సలు హెల్త్ కార్డు ద్వారా అందించాలని డిమాండ్ చేశారు.వివిధ కారణాలతో,అనారోగ్యంతో చనిపోతున్న న్యాయవాదులకు రు. 10 లక్షల డెత్ బెనిఫిట్స్ను అందజేయాలని కోరారు.దేశంలోని వివిధ రాష్ట్రాల్లో వృద్ధ అడ్వకేట్ లకు నెల నెల 15 వేల రూపాయల పెన్షన్ ఇస్తున్నారని అక్కడ ఇచ్చిన విధంగానే మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని కుమార్ డిమాండ్ చేశారు.ఇంకా న్యాయవాదులు ఎదురుకుంటున్న సమస్యలన్నింటినీ ప్రభుత్వము పరిష్కరించాలని,సమస్యల పరిష్కారం కోసం న్యాయవాదులందరూ ఐక్యంగా ఉద్యమించాలని కుమార్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి.వి.గౌడ్,సీనియర్ న్యాయవాదులు పి.లింగారెడ్డి,జూకంటి రవీందర్, నాయక్ రమేష్,గోద వెంకటేశ్వర్లు,గుజ్జల గోపాల్ రెడ్డి,వారాల నర్సిరెడ్డి,నరసింహ యాదవ్,బార్ కోశాధికారి ఎం.చంద్రశేఖర్ రెడ్డి,ఐలు జిల్లా నాయకులు చింతల రాజశేఖర్ రెడ్డి,సీస శ్రీను,జిట్ట భాస్కర్‌రెడ్డి,యండి.నేహాల్,చింతల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్లో ఉగ్రవాద ఘటనను నిరసిస్తూ ఘట్కేసర్ జామియా మసీదు ముస్లింలు భారీ ఎత్తున నిరసన ర్యాలీ

- **పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ భారీ నినాదాలు**
- **పహల్గాంలో అమాయక పర్యాటకులను కాల్చి చంపడం ఒక పిరికిపంద చర్య**
- **ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ని నామరూపాలు లేకుండా చేయాలి**
- **మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా

(ఏప్రిల్.25) జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని జామియా మజీద్ ముస్లింలు జుమ్మా నమాజ్ తర్వాత భారీ ఎత్తున ఉగ్రవాద పాకిస్తాన్ కు వ్యతిరేకంగా పాకిస్తాన్ ముర్దాబాద్,అంటూ భారీ నినాదాలతో భారీ ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మహమ్మద్ అబ్దుల్ ఖయ్యుం మాట్లాడుతూపహల్గాంలో అమాయక పర్యాటకులను కాల్చడాన్ని ఒక పిరికిపంద ప్రయత్నం చర్యాని







దమ్ముంటే పాకిస్తాన్ ని యుద్ధానికి సిద్ధం కావాలని 140 కోట్ల భారతీయులు వేచి చూస్తున్నారని,భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెనకాల ఉన్నామని ఏ నిర్ణయం తీసుకున్న దానికి మేమందరము కట్టుబడి ఉంటామని,ఇటువంటి దుశ్చర్యకు పాల్పడిన ఉగ్రవాద పాకిస్తాన్ ను తుదముట్టించాలని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ ని నామరూపాలు లేకుండా చేయాలని తెలియజేయడం జరిగింది.మరియు పహల్గాంలోని మృతులకు అశ్రునివాళి అర్పించడం జరిగింది.

మరియు వారి యొక్క కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలోపాషా,ఖుర్షిద్,అన్ను,రఫీయోద్దీన్, షారుక్,జావీద్,అక్బర్,ఖలీల్,రెహమాన్,సోఫియాన్, ఫయీమ్,ఖమర్,సలీం తదితరులు భారీ ఎత్తున పాల్గొని నిరసన తెలియజేయడం జరిగింది.

## కుట్టు మిషన్ల పంపిణీ అభినందనీయం ఎం ఎల్ ఏ మాధవరం కృష్ణారావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 26

కూకట్పల్లి నియోజకవర్గం లో పేద ప్రజలకు అండగా ఉంటూ పేద కుటుంబాల మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఉచితంగా కుట్టు శిక్షణ కార్యక్రమం చేపట్టడంతో పాటు శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్ లను అందించడం అభినందనీయమని కూకట్పల్లి ఎం ఎల్ ఏ మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఉదయం కె పి హెచ్ బి కాలనీ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో ఆలయ చైర్మెన్ చెరుకు కుమారస్వామి ఆధ్వర్యంలో సెల్ వెల్ ఫౌండేషన్‌వ్యవస్థాపకులు సుబ్బారావు సహకారంతో నిర్వహించిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఎం.ఎల్.ఎ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి మహిళలు కుట్టు శిక్షణ కార్యక్రమంలో కుట్టిన పలు వస్త్రాలను, నూతన డిజైన్ డ్రెస్ లను పరిశీలించారు. అనంతరం శిక్షణ పొందినమహిళలకుసర్టిఫికెట్లు,మిషన్లనుఅందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూకుమారస్వామి,



సుబ్బారావు అందిస్తున్న సేవలను అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని, మిషన్ల పంపిణీ కార్యక్రమానికి తనవంతు సహకారం అందిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే సుమారు ఆరువేల మందికి కుట్టు మిషన్ శిక్షణ ఇస్తున్నామని, నేర్చుకున్న వారికి ఉచితంగా మిషన్లను కూడా అందిస్తున్నామని తెలిపారు.

నియోజకవర్గంలోనిమహిళలందరికిఉపయోగపడేలా సుమారు నాలుగువేల గజాల స్థలాన్ని కూడా ఎంపిక చేసి కేటాయింపుకు కలెక్టర్ కు లేక రాయడం జరిగిందన్నారు. స్థలం కేటాయింపు జరిగితే మహిళకు మంచి భవనం నిర్మించి అందులోనే మహిళా బ్యాంక్ కూడా ఏర్పాటు చేసి పలు ఉపాధి శిక్షణ కార్యక్రమాలను అందించి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. దురదృష్ట వశాత్తు బీ ఆర్ ఎస్ ప్రభుత్వం రాలేదని, ఇప్పుడున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో తప్పకుండా స్థలాన్ని కేటాయించి మహిళలకు భవనం నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు బొడ్ల గోపాల కృష్ణ, కృష్ణమూర్తి, స్థానిక నాయకుడు కచిన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# ప్రారంభానికి సిద్ధమైన బస్టాండ్





జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
epaper.janasamudram.com
10 Jan 2025 - Page 10 www.janasamudram.com WhatsApp @ +91 94941 84136

సింగరేణి అధికారుల నిర్లక్ష్యం

జనసముద్రం న్యూస్ జైపూర్ జనవరి 9: జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి పవర్ ప్లాంట్ అధికారులు పూర్తిగా కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసారు జైపూర్ మండలం పెగడపల్లి గ్రామం వద్ద సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో (1200) మెగావట్ల సామర్థ్యంతో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సింగరేణి సంస్థ నిర్వహిస్తున్నది జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న సింగరేణి అధికారులు సింగరేణి సంస్థ ద్వారా అన్ని సౌకర్యాలు పొందుతున్న కార్మికుల విషయానికి వచ్చేసరికి వారు తీవ్ర నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారు ముఖ్యంగా పవర్ ప్లాంట్ ప్రధాన గేటు వద్ద కనీసం బస్టాండ్ కూడా నిర్మించని పరిస్థితి సులబ్ కాంప్లెక్స్ లేక మహిళ పురుష కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అధికారులుసొంతవాహనాలలోవిధులకుహాజరవుతున్నారు కానీ కార్మికులు బస్సులు ఆటోలో ద్వారా పనికి రావడం జరుగుతుంది ప్రధాన గేటు వద్ద బస్టాండు సులబ్ కాంప్లెక్స్ లేకపోవడంతో ఎండలో ఎండుతో వానలో తడుస్తూ చలిలో ఇబ్బందులకు గురవుతూ వారు కాలం వెళ్లదీస్తున్నారు ఇప్పటికైనా సింగరేణి అధికారులు పవర్ ప్లాంట్ మెయిన్ గేట్ వద్ద బస్టాండ్ సులబ్ కాంప్లెక్స్ నిర్మించాలని కార్మికులు కోరుతున్నారు

**- తీరనున్న జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ కార్మికుల కష్టాలు:**
**- జనసముద్రం పత్రికకు ధన్యవాదాలు తెలిపిన కార్మికులు:**

జనసముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 25:
జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి పవర్ ప్లాంట్ ప్రధాన గేటు వద్ద బస్టాండ్ లేకపోవడంతో కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను జన సముద్రం పత్రికలో జనవరి 9వ తేదీన ప్రచురించడంతో స్పందించిన జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ అధికారులు, పవర్ ప్లాంట్ ప్రధాన గేటు వద్ద నూతనంగా బస్టాండ్ ఏర్పాటు చేయడంతో , పవర్ ప్లాంట్ కార్మికులు గత కొన్ని సంవత్సరాలుగా పడుతున్నఇబ్బందులు దూరం అవ్వడంతో వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు,
వారు ఎదుర్కొంటున్న సమస్యను సింగరేణి అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించినందుకు జనసముద్రంపత్రికకుప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# ఐ విజన్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 26
కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మోతీ నగర్ లోని లైన్స్ క్లబ్ బంజారాహిల్స్ సౌజన్యంతో పాండురంగారావు నగర్ పార్కు వద్ద సాధురం హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "ఐ" విజన్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్నవారు ఎవరైనా ఈ శిబిరం వద్ద పరీక్షలు నిర్వహించుకోవచ్చు అని .. అన్ని ఏర్పాట్లు చేసిన లైన్స్ క్లబ్ బంజారాహిల్స్ సభ్యులను అలాగే సాధురం ఆస్పటల్ సిబ్బందిని అభినందించారు.. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ సభ్యులు మరియు సాధురం ఆస్పటల్ సిబ్బంది మాట్లాడుతూ ఈ కంటి శిబిరం మోతీ నగర్ పాండురంగారావు నగర్ పార్కు వద్ద ప్రతినెల 2 మరియు 4 వ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తామని ..ఎవరైనా కంటి సమస్యలు ఉన్న ఎడల ఇక్కడ పరీక్షలు చేయించుకోవచ్చు అని.. అలాగే సమస్య ఉన్నవారికి ఉచితంగా మందులు, ఆపరేషన్లు కూడా తామే చేయిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ మల్టిపుల్ చైర్ పర్సన్ ప్రేమ్ కుమార్, సాధురం హాస్పటల్ చైర్మన్ హరీష్ సహాని, సెక్రటరీ కిషోర్ చాపియా, లైన్స్ క్లబ్ మెంబర్లు.. టీవీ. సుబ్బారావు, నాగరాజు, సత్యనారాయణ మరియు ఇతర సిబ్బంది కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# ఎస్ టి పి ప్లాంట్ సప్లై నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 26
కూకట్పల్లి నియోజకవర్గంలో కెపి హెచ్ బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఎస్ .టి .పి ప్లాంట్ కు సంబంధించి పైప్లైన్ నిర్మాణ పనులను డివిజన్లోని 7వ ఫేస్ మరియు ఇందు అపార్ట్మెంట్స్ పరిసర ప్రాంతాల్లో పనులు ఏ విధంగా జరుగుతున్నాయో పర్యవేక్షించారు..
ఈ సందర్భంగా ఆయన శుక్రవారం నాడు మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పనులు సత్వరమే పూర్తి చేయాలని అలాగే ఏదైనా ఇబ్బంది ఉన్న ఎడల తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు...
ఈ కార్యక్రమంలో హెచ్. ఎం. డబ్ల్యూ. ఎస్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, వాటర్ వర్క్స్ సివిల్ కాంట్రాక్టర్స్ మరియు తదితరులు పాల్గొన్నారు..

# ఉగ్ర దాడిని ఖండిస్తూ ముస్లింల నిరసన



**- అమాయకుల ప్రాణాలు బలిగొన్న ఉగ్రవాదాన్ని భారతదేశం నుండి తరిమివేయాలి**
**- ఇస్లాం అనేది కేవలం శాంతిని మాత్రమే బోధిస్తుంది,ఇస్లాంలో ఉగ్రవాదానికి తావులేదు -ఇమామ్ సాబ్ అస్గర్ అలీ**

యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్. 25) జనసముద్రం న్యూస్
భూదాన్ పోచంపల్లి:-కాశ్మీర్ లోని పెహల్గాంలో పర్యాటకులపై ఉగ్ర వాద దాడికి నిరసనగా శుక్రవారం రోజున భూధాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో మదీనా మస్జిద్ లో జుమా ప్రార్ధనలు నిర్వహించి తదనంతరం ఉగ్రవాద దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఉగ్రవాదం నశించాలి అని ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఇమామ్ సాబ్ అస్గర్ అలీ మాట్లాడుతూ అమాయకుల ప్రాణాలు బలిగొన్న ఉగ్రవాదాన్నిభారతదేశనుండితరిమివేయాలని అన్నారు .ఇస్లాం అనేది కేవలం శాంతిని మాత్రమే బోధిస్తుందని, ఇస్లాంలో ఉగ్రవాదానికి తావులేదని అన్నారు.
ప్రేమ సౌభ్రతత్వం కలిగి ఉండాలని చెప్పేది ఇస్లాం అని అన్నారు. ఖురాన్ మొత్తంలో ఎక్కడ కూడా ఎదుటివారికి అన్యాయంగా అక్రమంగా బలిగొనడం,ప్రాణ,ఆస్తి నష్టం చేయమని ఎప్పటికీ కూడా ఇస్లాంలో ఖురాన్ లో బోధించదు అని చెప్పారు. ఇతరులకు సాయపడాలి,పేదలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అలీ షరీఫ్,సయ్యద్ సాదక్,మొహ్మద్ అజ్హర్,అబ్దుల్ రహీమ్,మొహమ్మద్ ఖయ్యుమ్,సయ్యద్ వహీద్,సయ్యద్ ఖాజా,సయ్యద్ అబ్బాస్,సయ్యద్ ఫరాద్,సయ్యద్ ఆమ్జాద్, మొహమ్మద్ సమీర్,సయ్యద్ అన్వర్,అబ్దుల్ రెహన్, అబ్దుల్ ఫారన్,మొహమ్మద్ హాజీ తదితరులు పాల్గొన్నారు.

# వాల్ పోస్టర్ల విడుదల




జనసముద్రం న్యూస్, భీమారం ఏప్రిల్ 25: భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన వరంగల్ జిల్లాలో నిర్వహిస్తున్న రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను భీమారం మండల కేంద్రంలో శుక్రవారం రోజున భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు ఆవిష్కరించారు, భారత రాష్ట్ర సమితి చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జి రాజా రమేష్ మాట్లాడుతూ చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాల మేరకు భీమారం మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తి వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్టు, బహిరంగ సభకు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు, కలగూర రాజ్ కుమార్, గుడిమల్ల నరహరి, భూక్య రాజ్ కుమార్ నాయక్, దాసరి మణిదీప్, సుంకరి గోపాల్, ప్రణీత్ గౌడ్, రమేష్ గౌడ్, ఆత్కూరి రాము, జనంపల్లి సమ్మయ్య, వడ్లకొండ పవన్, రాజేశ్వర్ రెడ్డి, దుర్గం లాజర్, చంద్రమౌళి పాల్గొన్నారు

# భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

## -ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గౌతం పొట్రూ ఐఏఎస్






మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఏప్రిల్. 25)జనసముద్రం న్యూస్
ఘట్కేసర్ మున్సిపల్ లో విలీనం అయినా ఎదులాబాద్ గ్రామంలో డివిఆర్ గార్డెన్ లో ఘట్కేసర్ తహశీల్దార్ డి.రజనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి యాక్ట్ 2025 పై అవగాహన సందస్సుకు ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రూ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ పొట్రూ మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసమే భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కలెక్టర్ రైతుల శ్రేయస్సు కోసమే భూ భారతి నూతనఆర్వోఆర్చట్టాన్నిప్రభుత్వంప్రవేశపెట్టిందని కలెక్టర్ పేర్కొన్నారు.
రైతు వేదికల్లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రైతు భూభారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ చట్టం వల్ల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని పేర్కొన్నా రు. అదే విధంగా రిజిస్ట్రేషన్,మ్యుటేషన్ చేసే ముందు భూముల వివరాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని సూచించారు.
సాదాబైనామాదరఖాస్తులుకూడాపరిష్కారమవుతా యన్నారు. భూ సమస్యల పరిష్కారానికి అప్పీలు వ్యవస్థఉందని,భూదార్కార్డుల జారీ,ఇంటి స్థలాలు, ఆబాది,రైతులకు ఉచిత న్యాయ సహాయం ఈ చట్టంలో పొందుపర్చారన్నారు. గ్రామ రెవెన్యూ రికార్డుల్లో మోసపూరితంగా నమోదై ఉంటే వాటిని రద్దు చేస్తామన్నారు. ఈ నెల 30 వరకు అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.
వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు - మ్యుటేషన్ల ప్రక్రియ కోసం తెలంగాణ ప్రభుత్వం కొత్తగా భూ భారతి పోర్టల్ తీసుకొచ్చింది. గతంలో ఉన్న ధరణి పోర్టల్ స్థానంలో ఈ భూ భారతి పోర్టల్ను రూపొందించారు.
ఈ మేరకు బిల్లును అసెంబ్లీ ప్రవేశపెట్టగా నేడు చర్చ జరగనుంది. కాగా,గతంలో ఉన్న ధరణి పోర్టల్కు కొత్తగా తీసుకొచ్చిన భూ భారతి పోర్టల్కు మధ్య ఉన్న తేడాలేంటి..? రైతులకు జరిగే మేలేంటో ఇప్పుడు తెలుసుకుందాం. ధరణి పోర్టల్లో భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవడానికి 33 మాడ్యూళ్లు ఉండేవి. ఒక్కో సమస్యకు ఒక్కో మాడ్యూల్ను ఏర్పాటు చేశారు.
అయితే అవగాహన లేకపోవటం వల్ల చాలా మంది రైతులు ఒకదానికి బదులు మరో మాడ్యూల్లో అప్లికేషన్ పెట్టుకునేవారు. అధికారులు వాటిని రిజక్ట్ చేసేవారు. దీంతో ప్రతిసారీ రూ. 1,200 వెచ్చించి పదేపదే దరఖాస్తు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు ఈ మాడ్యూళ్ల సంఖ్యను ఆరుకు తగ్గించారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి,ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి,ఏసిపి చక్రపాణి, సీఐ పరశురాం,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి,సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రామ్ రెడ్డి,వైస్ చైర్మన్ అనంతరెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,డిప్యూటీ తహశీల్దార్ రాజేందర్,రెవెన్యూ అధికారి కావ్య,మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల్ యాదవ్,ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,మాజీ వార్డు సభ్యులు వెంకటరమణ, ఉపాధ్యక్షుడునాగరాజు,డీసీసీకార్యదర్శిఆంజనేయు లు, మొయినార్టీ అధ్యక్షుడు ఫరూక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి,ఎదులాబాద్ మరియు విలీనం అయినా గ్రామ మాజీ సర్పంచ్ లు,ఉపసర్పంచ్ లు,వార్డు సభ్యులు,మాజీ ఎంపీటీసీ లు జెడ్పీటీసీ లు,వివిధ హోదాలో ఉన్న ప్రజ ప్రతినిధులు ప్రజలు అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

**- ముఖ్యఅతిథులుగా హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి**
**- రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి**






యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్. 25)
జనసముద్రం న్యూస్ భువనగిరి:
బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లాలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వివెర హెూటల్లో నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మరియు రాష్ట్ర అధ్యక్షులు శ్రీపతి శేఖర్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శిజగ్గమల్లారెడ్డి,కోశాధికారి జె.శ్రీనివాస రావు,నారాయణ రెడ్డి హాజరయ్యారు. అనంతరం పలువురు మాట్లాడుతూ
బడ్జెట్ స్కూల్ సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని,కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి ఫలితాలు మార్కుల విధానం కాకుండా గ్రేడింగ్ విధానంలోనే ప్రకటించాలని కోరారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి మరలా నిర్ణయం తీసుకొని కోరారు.
బడ్జెట్స్కూల్లోపనిచేస్తున్నఉపాధ్యాయులకు లైఫ్ ఇన్సూరెన్స్ విధానాన్ని తీసుకురావాలని
తీసుకురావాలని రాష్ట్ర కమిటీ తీర్మానం చేసింది. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా బి స్మార్ట్నూతనకార్యవర్గాన్నిఏకగ్రీవంగాఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షులుగా మిర్యాల దుర్గాప్రసాద్,ప్రధాన కార్యదర్శిగా చిట్టి బాబు,కోశాధికారిగా ప్రభాకర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బసవ రెడ్డి,జాయింట్ సెక్రటరీగా కోణార్క్ రావు నియమితులయ్యారు.
ఈ కార్యక్రమంలో ప్రైవేటు డిగ్రీ కళాశాల రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ సూర్యనారాయణ రెడ్డి,ప్రైవేట్ జూనియర్ కళాశాల అసోసియేటెడ్ ప్రెసిడెంట్ మల్లేశం,మహాత్మాగాంధీ యూనివర్సిటీ కోశాధికారి ప్రవీణ్,వివిధ పాఠశాలల కరెస్పాండెంట్లు, ప్రిన్సిపాల్,యజమానులు కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# వరంగల్ రజతోత్సవ సభకు గులాబీ దండై కదులుదాం:-రాజినేని వెంకటేశ్వర రావు



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 25 : డిండి :
బిఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ దండై కదిలి,విజయవంతం చేయాలని బిఆర్ఎస్ డిండి మండలాధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు శుక్రవారం ఒక ప్రకటనలో పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
గులాబీజెండాఎగిరి 24 వసంతాలు పూర్తిచేసుకుని 25వవసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి గ్రామంలో ఈ నెల 27న ఆదివారం బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ బహిరంగ సభకు బిఆర్ఎస్ అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాల్గొంటున్నారని కావున పార్టీ శ్రేణులు,ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చి, విజయవంతంచేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆ పార్టీ నాయకులు వనరులను దోచుకుంటూ తెలంగాణ అస్తిత్వాన్నిదెబ్బతీస్తున్నారని ఆయనమండిపడ్డారు.
కెసిఆర్ పదేళ్ల పాలనలో సంక్షేమం అభివృద్ధి తెలంగాణ మిగతారాష్ట్రాలకుఆదర్శంగానిలిచింద న్నారు. దండులా కదులుదాం -ఓరుగల్లు గడ్డ మీద కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దుమ్ము దులుపుదాం అన్నారు. డిండి మండలం నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొని బారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

# పెహల్గాంసంఘటన పట్ల శాంతియుత నిరసన ప్రకటిస్తూ కాశ్మీర్లో శాంతి ని ఆకాంక్షిస్తూశాంతి మంత్ర పన్న పటణం చేసిన భద్రాద్రి బ్రాహ్మణ పురోహితులు.



జనసముద్రంన్యూస్ ఏప్రిల్25
బ్యూరోచీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.
కాశ్మీర్లో పెహల్గామ్ ప్రాంతాల్లో దేశద్రోహులైన ఉగ్రవాదులు కాల్పులు జరిపి27 మందికి పైగా మన దేశ పౌరులు మరణించిన సంఘటన పట్ల భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు
ఉగ్రవాదుల కాల్పులలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారికి ఆత్మ శాంతిని కలిగించాలని భద్రాద్రి మోక్ష రాముని ప్రార్థిస్తూ పురోహితులు ఒక నిమిషం మౌనం పాటించారు.
కాశ్మీర్లో అల్లర్లు సృష్టించి భారతదేశం పై విషం కక్కుతున్న పాకిస్తాన్ మూకలను, ఉగ్రవాదులను తుద ముట్టించాలని ప్రజలు కోరుతున్నట్లు బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ పేర్కొన్నారు.
భారతదేశం పటిష్టంగా ఉండి దేశద్రోహులకు సింహస్వప్నంగా మారాలని కోరుతూ, దేశ శాంతిని, సమర్థతను ఆకాంక్షిస్తూ పురోహితులు దశ శాంతి మంత్ర పఠనంచేశారు.
ఈ కార్యక్రమంలో రామా వజ్జల రవికుమార్ శర్మ, ఎం.వి.శ్రీనివాస్, ఇంగువ రామకృష్ణ శాస్త్రి, కంజర్ల విజయ్ కుమార్, అశోక్ కుమార్ శర్మ, కాకరాల. శ్రీనివాస్,మరింగంటిరామాచార్యులు,భార్గవాచార్యు లు, ఆరవెల్లి జగన్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీకూలీలకు షీ టీం మీద అవగాహన సదస్సు





జన సముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 25:
జైపూర్ మండలంలో నీ టేకుమట్ల గ్రామశివారులో జరుగుతున్న ఉపాధి హామీ కూలీలకు శుక్రవారం రోజున షీ టీం సభ్యులు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు,
ఈ సందర్బంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ... ఆకతాయిల ఆట కట్టించి మహిళలకు రక్షణ కల్పించేది షి టీం కర్తవ్యం అని, ప్రతి ఒక్కరు వారి పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలపాలని, మహిళలు ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అలాగే సైబర్ నేరాల గురించి తెలిపారు. వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి సంబంధిత విభాగాలకు సమాచారం అందజేయడం ద్వారా ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు. ఆకతాయిల నుండి మరి ఏ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలనుకుంటే 6303923700 నెంబర్ సంప్రదించాలని కోరారు. అలాగే అత్యవసర సమయంలోడయల్100కి ఫిర్యాదు చేయాలన్నారు, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిల్డ్ ఆఫీసర్, గుమాస మల్లేష్ షీ టీం సభ్యులు జ్యోతి, శ్రీలత, భరోసా సెంటర్ సబ్ ఆర్డినేటర్ పుష్పాలత,గ్రామస్థులు పాల్గొన్నారు.

# పహల్గమ్ పర్యటకులపై దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 26
కూకట్పల్లి ప్రతినిధి
కూకట్పల్లి కె పి హెచ్ బి పరిధిలో పహల్గమ్ పర్యాటకులపై జరిగిన దాడికి నిరసనగా శుక్రవారం రాత్రి 7.00 గంటలకు చత్రపతి ధర్మరక్షణ సేన కర్ర వేణుగోపాల ఆధ్వర్యంలో కెపిహెచ్బి రోడ్ నెంబర్ వన్ గాంధీ విగ్రహం నుంచి రెమిడీ హాస్పిటల్ వరకు నిర్వహించిన కొవ్వొత్తుల నిరసన ర్యాలీ కార్యక్రమంలో, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని, కాల్పులు జరిపిన ముష్కరుల దిష్టిబొమ్మను దహనం చేసి, కొవ్వొత్తులు వెలిగించి ఉగ్రవాదుల దాడులలో మృతి చెందిన పర్యాటకులకు ఘన నివాళులు అర్పించారు,
అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామనీ, దీనిని పాకిస్తాన్ పిరికి చర్యగా భావిస్తు, ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే ఎవరైనా సరే ఇక




ఉపేక్షించేది లేదని, ఈ దేశంలో ఉండే అర్హత కూడ వారికి లేదనీ, అలాగే వారు కూడ ఇలాంటి పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుందనీ, ఉగ్రవాదానికి మానవత్వం జాలి, దయ ,కరుణ కులం, ఉండవనీ అందరూ తెలుసుకోవాలని, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశం సుభిక్షంగా సురక్షితంగా ముందుకు సాగుతున్న వేళ, ఇలాంటి దుశ్చర్యకు పాల్పడి, మన యొక్క ధైర్యాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారు. కానీ వారి ఆటలు ఇక సాగవు, మన శత్రువులకు బుద్ధి చెప్పాలంటే ఈ దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు తమ స్వలాభం కోసం చూడకుండ, పార్టీలకతీతంగా దేశం కోసం ధర్మం కోసం ముక్తకంఠం తో ఈ దుశ్చర్యను ఖండించి ఉగ్రవాదం పట్ల నిరసన తెలపాలని, మన ఐక్యమత్యమే మనకు బలంఅని, మనమందరం ఒకే మాట మీద ఉంటూ మన ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశాభివృద్ధికిసహకరిద్దాం అని వారు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కూకట్ పల్లీ బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బిజెపి నాయకులు కార్యకర్తలు యువకులు,కాలనీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ రజితోత్సవ సభను విజయవంతం చేయాలి

## - గోడపత్రికను ఆవిష్కరించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.25)
జనసముద్రం న్యూస్ భువనగిరి:
యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.అనంతరం గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఉగాది వసంతాలు పూర్తి చేసుకొని సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ సీఎం కేసీఆర్ గత ప్రభుత్వంలో పేదలకు దేశంలో నెంబర్ వన్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ నిలిచారు.తిరిగి ఈ రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం కాయం అని అన్నారు.
కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం 27వ తేదీన వరంగల్ ఎలకతుర్తి లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని భువనగిరి






నియోజకవర్గంప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోభువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లమసు రమేష్,పిఎసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్,చందుపట్ల మాజీ సింగిల్ విండో చైర్మన్ చందుపట్ల రాజేశ్వర రావు,పిఎసిఎస్ డైరెక్టర్ గుమ్మడి సురేందర్ రెడ్డి,అడ్వకేట్ సామ రాజేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్,మోతె మనోహర్,రాగుల కార్తీక్, యటగణేష్,ఆనంద్, వెంకటేష్, చందు, నరేష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# భానుడి భగభగ చెట్లు విలవిల

**- రాఘవపూర్ లో రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్లకు నీరు అందించి కాపాడండి**
**- స.హ.చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ**

జనసముద్రం న్యూస్ : ఏప్రిల్ 25
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )
పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామంలోని గోదాముల ప్రక్కన ఉన్న రోడ్డు నుంచి పెద్దపల్లి ప్రధాన రహదారికి కలిసే రోడ్డు మార్గం కు ఇరువైపులా ఉన్న చిన్న చిన్న మొక్కలకు , చెట్లకు వేసవిలో ఎండ తగలడం వలన చెట్లు , మొక్కలు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉందని ఆ చెట్లకు రోజుకు రెండుసార్లు నీరు అందించాలని
స.హ.చట్టం కార్యకర్త, సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజు విజ్ఞప్తి దరఖాస్తు





ఇచ్చారు. ఈ సందర్భంగా బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం వేసవిలో ఎండ తీవ్రత రోజురోజుకు పెరిగిపోతుందని ప్రజలు ఎండ తీవ్రతను భరించలేకపోతున్నారని మొక్కలను చెట్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని ఇంత ఎండ తీవ్రతను గమనిస్తే ప్రజాప్రతినిధు , అధికారులు , ప్రజలు చెట్ల ప్రాముఖ్యతను గుర్తించి చెట్లను కాపాడుకోవాలి. చెట్లను ఎక్కువగా పరిరక్షించాలి వాటికినీరుఅందించాలివాటినిరక్షించాలని తెలిపారు. పెద్దపల్లి ఎంపీడీవో ఎలాస్పందిస్తారో చూడాలి.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
సంప్రదించండి..9494184136
www.janasamudram.com
www.epaper.janasamudram.com

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

జనసముద్రం న్యూస్, భీమారం ఏప్రిల్ 25:
భీమారం మండలంలోని మద్ది కల్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని జైపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గుండు తిరుపతి, వైస్ చైర్మన్ సంతోషం చంద్రశేఖర్ ప్రారంభించారు,
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తపెల్లి మోహన్ రెడ్డి, చింతం సృజన్, బూరం గోపాల్, ఆకుదారి స్వామి, డేగ రమేష్, పాల్గొన్నారు



# టీజీ ఎఫ్ డీసీ ప్లాంటేషన్ లో వన్య ప్రాణుల కోసం నీటి కుంట





జనసముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 25 :
వేసవికాలం దృష్ట్యా ఎండలో తీవ్రంగా ఉండడం తో అటవీ శాఖ ప్లాంటేషన్ లలో, అటవీ ప్రాంతంలో సంచరించే వన్యప్రాణుల దాహార్తి తీర్చడానికి నీటి కుంటలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ(టీజీ ఎఫ్ డీసీ) మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ పేర్కొన్నారు. జైపూర్ మండలంలోని కాన్కూర్ గ్రామ సమీపంలో ఉన్న టీజీ ఎఫ్ డీసీ నీలగిరి ప్లాంటేషన్ లో శుక్రవారం నీటి కుంట తవ్వించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఈ పనులను శుక్రవారం ఉదయం పరిశీలించారు .
ఈ సందర్భంగా ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ మాట్లాడుతూ ఎండలు తీవ్రమై నీటి కోసం వన్యప్రాణులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో నీటి ఊటలు ఉన్న ప్రాంతాలను గుర్తించి నీరు నిల్వ ఉండే విధంగాతవ్వించినీటికుంటలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాన్కూర్, ముది గుంట అటవీ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్ వాచర్ టి.శంకర్, సిబ్బంది పాల్గొన్నారు

# వడ్ల కొనుగోలు కేంద్రం పరిశీలన



జనసముద్రం న్యూస్, భీమారం ఏప్రిల్ 25:
భీమారం మండలంలోని పోలంపల్లి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని భీమారం మండల వ్యవసాయ అధికారి సుధాకర్ శుక్రవారం రోజున పరిశీలించారు, వ్యవసాయ అధికారి సుధాకర్, రైతులతో మాట్లాడుతూ వరి పొలం పూర్తిగా తడి ఆరిన తర్వాతనే పంట కోయాలని, పంట కోసే సమయంలో హార్వెస్టర్ ఫ్యాన్ స్పీడ్ 18-20 ఆర్పిఎం ఉండే విధంగా రైతులు చూసుకోవాలని తద్వారా నాణ్యమైన వడ్లు వస్తాయని , వడ్లు 17% తేమ ఉండేలా చూసుకోవాలని అన్నారు, వారి వెంట ఏఈఓ అరుణ్ కుమార్, పోలంపల్లి గ్రామ రైతులు ఉన్నారు

# వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ భారీ గా తరలి రావాలి



కామేపల్లి జనసముద్రం ఏప్రిల్ 25:
వరంగల్ లో ఈనెల 27వ తేదీన జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలాది గా తరలిరావాలని మండల బిఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశం పిలుపునిచ్చింది. శుక్రవారం మండలంలోని జాస్తి పల్లి గ్రామంలో జరిగిన ఆ పార్టీ జనరల్ బాడీ సమావేశం మల్లెంపాటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది.
ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య, మూడు కృష్ణ ప్రసాద్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 15 నెలల పాలన ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. టిఆర్ఎస్ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ సభకు గ్రామాల నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల నాయకులు వడియాల కృష్ణారెడ్డి, సామ మోహన్ రెడ్డి,తూము బాబు ,ఆదూరి ప్రసాద్, చిప్పులపల్లి శ్రీనివాస్, గుజ్జర్లపూడి సత్యనారాయణ, పగడారపు రామ్మూర్తి, బట్టు శంకర్, రాంబాబు, శేట్టి సంతోష రావు, ముత్యం రామకృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ సదయ్య కు పదోన్నతి.

## అభినందించిన జమ్మికుంట (టౌన్) సి.ఐ.

జనసముద్రంన్యూస్ జమ్మికుంట (టౌన్)
ప్రతినిధి: 25 ఏప్రిల్
కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గంలో గల జమ్మికుంట (టౌన్) పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులను నిర్వహిస్తున్న జి.సదయ్య కు ఎ.ఎస్.ఐ. గా పదోన్నతి పొందడంతో జమ్మికుంట (టౌన్) సర్కిల్ఇన్స్పెక్టర్ (సి.ఐ) వరంగంటి రవి అభినందించడం జరిగింది. దీంతో జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో హర్షద్వానాలు మిన్నంటాయి.



# క్రీ.శే శివదాసు గురుస్వామి చిత్రపటానికి

## నివాళులర్పించిన పాట్టోల శ్యామ్ గౌడ్




యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.25) జనసముద్రం న్యూస్
బీబీనగర్ పట్టణంలోని పి.అర్.జి గార్డెన్స్ లో శివాలయ అయ్యప్ప సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కేరళ రాష్ట్రానికి చెందిన కీ"శే శివదాసు గురుస్వామి సంతాప సభలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండలానికి సంబందించిన అయ్యప్ప గురుస్వాములు మరియు అయ్యప్ప భక్తులు పాల్గొని గురు స్వామీతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## పహాల్గంలో ఉగ్రవాదుల దాడులకు బలైన అమరవీరులకు హుజురాబాద్ డాక్టర్ల ఘన నివాళులు



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 25
(హుజురాబాద్ , కరీంనగర్ :
హుజురాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడులకు బలైన అమరులకు ఘనంగా నివాళులు అర్పించిన ఈ సందర్భంగా వారు
మాట్లాడుతూ ప్రహల్లామ్ లో జరిగినటువంటి ఉగ్రదాడులను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఇది గర్హించదగ్గ విషయమని అన్నారు ప్రభుత్వము ఇటువంటి దాడులు ఇకముందు జరగకుండా సరైనటువంటి భద్రతా చర్యలను తీసుకోవడమే కాకుండా ఈనెల 22న ఉగ్రదాడులకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేసి నారు కార్యక్రమంలో ఐఎంఏ హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు అంకం సుధాకర్, కోశాధికారి తొగరు విద్యాసాగర్, కార్యదర్శి ఉడుగుల సురేష్, వైద్యులు శ్రీకాంత్ రెడ్డి, ఎం రమేష్,కృష్ణమూర్తి, నాగలింగం,బండి శృతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులు దాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ లో మంత్రి గొట్టిపాటి రవి ప్రభుత్వ చీఫ్ విప్ జీవి మరియు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి.





పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 25.
జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాం దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ శుక్రవారం వినుకొండలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులుజివిఆంజనేయులుమాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.
పట్టణ ప్రధాన వీధుల్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించి స్థానిక శివయ్య స్తూపం వద్దకు చేరుకొని మానవహారం ఏర్పడి నిరసన తెలిపారు. ఈ దాడిలో 28 మంది పర్యాటకులు మరణించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఉగ్రవాదుల చర్యలను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. శాంతియుత పర్యాటకులపై జరిగిన ఈ దాడిని అందరూ ముక్తకంఠంతో ఖండించారు.
ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున్ రావు జనసేన నాయకులు నాగశ్రీను రాయల్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమం



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఏప్రిల్.25) జనసముద్రం న్యూస్
ఘట్కేసర్ మున్సిపల్ సీనియర్ నాయకుడు మెరుగు నరేష్ గౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తో కలిసి పాల్గొన్న ఘట్కేసర్ మునిసిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్,ఘనపూర్ మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్కడుపోల్ల మల్లేష్,ఉపాధ్యక్షుడు నాగరాజు,డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూ- కాశ్మీర్‌లో ఉగ్ర దాడిని ఖండిస్తూ నల్లమాడలో కొవ్వొత్తుల ర్యాలీ



నల్లమాడ,జనసముద్రం న్యూస్,ఏప్రిల్ 25:
జమ్మూ- కాశ్మీర్‌లో ఉగ్ర దాడిని ఖండిస్తూ మృతులకు సంతాపంగా నల్లమాడ మండల కేంద్రంలో నల్లమాడ టిడిపి యువత ఆధ్వర్యంలో శాంతియుత కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మృతి చెందిన పర్యాటకులకు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడి చేసిన ముష్కర్లపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో టూరిస్టులపై ఉగ్ర వాదులు విచక్షణా రహితంగా దాడి చేసి కాల్పులు జరపడం అమానుషం అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, కోట్లో మంజూ రెడ్డి,సతీష్ కుమార్ (సోను),పటాన్ బాబావాలి,ఎస్ కేశవరెడ్డి,జి దామోదర్,ఏపీ కేశవరెడ్డి, మైలే రామచంద్ర ,కే కేశవ,ఎం అశోక్ కుమార్,ఎం శంకర,ఎం హరి, ఈశ్వరయ్య,ఎంరవికుమార్,పొరకల ప్రకాష్, రామయ్య, పుట్ల రవీంద్ర,డీలర్ శివారెడ్డి,పొరకల అభి,సర్వేర్ గంగాద్రి,అమర్,అగ్గిరాముడు,ఉద్దండంజనార్ధన,జనసేన మండల కన్వీనర్ మహేష్,తేజ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు

## డిండిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 25 : డిండి :-
నల్లగొండ జిల్లా(గుండ్లపల్లి) డిండి మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ సమీపంలో గల చెట్లపొదల్లో గుర్తుతెలియని మగ శవాన్ని శుక్రవారం కనుగొన్నట్లు డిండి పోలీసులు తెలిపారు.సుమారుగా వయస్సు 45 నుండి 50 సంవత్సరాలు ఉంటుందని మృతుని ఒంటిపై గోధుమ రంగు షర్టు బ్లూ కలర్ ప్యాంటు ధరించి ఉన్నట్లు,తలకు టవల్ చుట్టుకుని ఉన్నట్లు తెలిపారు.పోస్టుమార్టం నిమిత్తము దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు నేరేడుగొమ్ము ఎస్సై (డిండి ఇంచార్జ్ ) మరియు డిండి పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని గుర్తుపట్టిన వ్యక్తులు 87126755 44, 8712640223,8712670155 ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాలని పోలీస్ వారు తెలిపారు

94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

## రాజీవ్ యువ వికాసంతో గందరగోళం సృష్టిస్తున్నారు.

- సబ్సిడీ రుణాలిస్తామని ప్రగల్భాలు పలికి
- 10 లక్షల రుణం నుంచి 4 లక్షలకు కుదించడం సిగ్గుచేటు
- ఎస్సి జాతీయ కమిషన్ సభ్యులు దీని పై స్పందించాలి:మద్దెల దినేష్





జనసముద్రం న్యూస్ : ఏప్రిల్ 25
(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)
కార్పొరేషన్లు కకావికలం అత్యంత వెనకబడిన వర్గాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, స్వయం ఉపాధికి రుణాలను అందిస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక భిన్నంగా వ్యవహరిస్తున్నదిని ఫైట్ ఫర్ బెటర్‌సోసైటీఅధ్యక్షులుమద్దెల దినేష్ విమర్శించారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు సంగతి అటుంచితే ఉన్నవాటిని నిర్వీర్యం చేసే దిశగా నిర్ణయాలు తీసుకుంటూ వివక్ష చూపుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు.

ప్రభుత్వం ప్రస్తుతం మొదలుపెట్టిన రాజీవ్ యువ వికాసం స్కీమ్‌తో కార్పొరేషన్ల ఉనికే ప్రశ్నార్థకంగా మారనున్నదని, కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీపై 10 లక్షల వరకు రుణ సదుపాయం ఉండగా, ఆ పరిమితిని రూ.4 లక్షలకే పరిమితం చేసి ద్రోహం తలపెట్టిందని ఎస్సి ల పట్ల వివక్ష చూపుతున్నరన్నారు.

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీలకు, చేవెళ్ల డిక్లరేషన్ పేరిట ఎస్సీ, ఎస్టీలకు కాంగ్రెస్ పలు హామీలిచ్చింది. ఎస్సీ వర్గాల్లో మాల, మాదిగలతోపాటు మిగిలిన 57 షెడ్యూల్డ్ కులాలకు వేర్వేరుగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఏటా రూ.750 కోట్లు కేటాయిస్తామని ప్రకటించింది. ఎస్టీలకు సంత్ సేవాలాల్ లంబాడా కార్పొరేషన్, ఎరుకల కార్పొరేషన్, తుకారాం ఆదివాసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏటా రూ.500 కోట్లు కేటాయిస్తామని హామీనిచ్చింది. అన్ని బీసీ కులాల సమగ్రాభివృద్ధికి కార్పొరేషన్లను ఏర్పాటు చేసి యువతకు రూ.10 లక్షల వరకు పూచీకత్తు లేకుండా, వడ్డీలేని రుణాలందిస్తామని వాగ్దానం చేసిందన్నారు.

పార్లమెంట్ ఎన్నికల ముందు హడావుడిగా పలు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసిందని ముదిరాజ్, యాదవ, కుర్మ, మున్నూరు కాపు, పద్మశాలి, పెరుక (పురగిరి క్షత్రియ), లింగాయత్, మేర, గంగపుత్ర, ఆర్యవైశ్య, రెడ్డి, ఆదివాసీ, సంత్ సేవాలాల్ లంబాడా, ఏకలవ్య కార్పొరేషన్లనుఏర్పాటు చేస్తూ ఉత్తర్వులిచ్చిందన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌ను మాల, మాదిగ కార్పొరేషన్‌గా వేరుచేయాలనిఆదేశాలిచ్చి చేతులు దులుపుకొన్నదని విమర్శించారు.

ఇక 57 షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఏర్పాటుపై ఇప్పటికీ ఊసెత్తడం లేదని అంతేగాక ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన రజక, నాయీబ్రాహ్మణ, వడ్డెర, సగర (ఉప్పర), వాల్మీకి బోయ, కృష్ణ బలిజ, భట్రాజ్, కుమ్మరి ఫెడరేషన్లను సైతం కార్పొరేషన్లుగా మార్చాలని నిర్ణయించి ఇప్పటికీ ఉత్తర్వులివ్వలేదన్నారు.

పేరుకు కార్పొరేషన్లను ఏర్పాటు చేసినా చైర్మన్లను ఇంకా నియమించలేదని,
సబ్సిడీ రుణ పరిమితిలోనూ కుదింపు రాజీవ్ యువ వికాసం పథకం పేరిట ఆయా సామాజికవర్గాలకు కాంగ్రెస్ సర్కారు మరో నమ్మకద్రోహాన్ని తలపెట్టిందన్నారు. ఎస్టీలకు సంబంధించి ట్రైకార్ సంస్థ దశాబ్దాలుగా రుణాలందిస్తూ వస్తున్నదని, సంస్థ అందించే సబ్సిడీ రుణం యూనిట్ కాస్ట్ రూ.50 వేల నుంచి రూ.10 లక్షల వరకు ఉండేది. ఎస్సీ కార్పొరేషన్ కూడా గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు అందించేదని, బీసీ కార్పొరేషన్ గరిష్ఠంగా 5 లక్షలు, అంతకు మించి కూడా సబ్సిడీ రుణం అందించే వెసులుబాటు ఉండేదన్నారు. ఈ రుణాలు యువతకు, ఆయా సామాజికవర్గాల ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు చేయూతనిచ్చేవని, కాంగ్రెస్ సర్కారు రాజీవ్ యువ వికాసం పేరిట సబ్సిడీ రుణాన్ని పూర్తిగా కుదించిందని, ఈ పథకం ద్వారా గరిష్ఠంగా అందించే సబ్సిడీ రుణం రూ.4 లక్షలే. అందులోనూ లబ్ధిదారుకు అందించేందుకు కేవలం రూ.2. లక్షల 80వేలు, మిగతా రూ.1 లక్ష 20వేలు బ్యాంకు రుణంగానే ఇవ్వనుండడం గమనార్హం అన్నారు.

కొత్తగా రాజీవ్ యువవికాసం పథకం పేరిట కార్పొరేషన్ల ఉనికినే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నార్థకం చేసిందని, ఆయా సామాజికవర్గాలకు వేర్వేరుగా కాకుండా అన్ని కులాల కార్పొరేషన్లకు ఈ పథకం కింద సబ్సిడీ రుణాలిచ్చేందుకు సిద్ధమైందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ తదితర వర్గాల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుందని, దీంతో ఇప్పటికే దశాబ్దాలుగా సేవలందిస్తున్న, ఇటీవల కొత్తగా ఏర్పాటు చేసిన ఆయా కులాల కార్పొరేషన్లు ఏం చేయాలనేది ప్రశ్నార్థకంగా మారిందన్నారు.

ప్రభుత్వం కూడా కార్పొరేషన్లకు సంబంధించిన విధివిధానాలపై ఎక్కడా స్పష్టతనివ్వకపోవడం శోచనీయం అన్నారు.

2018-19, 2020-21, 2022 వరకు దాదాపు పెద్దపల్లి జిల్లాలో మూడు నియోజకవర్గాల వారి ఎస్సి కార్పొరేషన్ ద్వారా అన్ని రకాల ఇంటర్వ్యూలు, అర్హత పొంది మరియు నిధులు కుడా అప్రూవల్ అయి ఆర్థిక శాఖ నుండి నిధులు మంజూరైతే సుమారు నెల రోజుల క్రింద జిల్లాలో లోని ఎస్సి కార్పొరేషన్ కార్యాలయం లోనున్న ఆన్లైన్ లో ఉన్న అర్హులైన లబ్దిదారుల పేర్లు ప్రభుత్వం ఆకారణంగా తొలగించడం దుర్మార్గపు చర్య అని, ఇది వివక్ష కాదా? గత ప్రభుత్వాం హయాంలో జరిగినవి మనం ఇవ్వడం ఏమిటి అని అక్కసుతో నిరుద్యోగుల పొట్ట కొట్టారని, తోలగించిన పేర్ల వారికి ఫోన్లు చేసి మొదటి ప్రాథణ్యత క్రింద రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వర్తింపజెస్తామని అధికారులకు ఆదేశాలు జారి చేస్తే జిల్లాలో లోని ఎస్సి కార్పొరేషన్ ఏవోగా విధులు నిర్వహిస్తున్న అధికారి తమ అనుకున్న వారికి ఫోన్లో చేసుకున్నారు తప్ప ఎవరికీ చేయలేదు అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాకముందు ఎస్సి కార్పొరేషన్ లో అర్హులైన వారికి పథకం అప్రూవల్ అయినవారికి తొలగించడం ఏమిటి అని వారికి పథకాన్ని అందేలా చూడాలని డిమాండ్ చేసారు. దీని పై ఎస్సి జాతీయ కమిషన్ సభ్యులు స్పందించాలని మద్దెల దినేష్ డిమాండ్ చేసారు.
ఇక రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాస్ ధరఖాస్తు దారుల ఇంటర్వ్యూల కొరకు వస్తున్న లబ్ధిదారులకు కనీస సౌకర్యాలు కల్పింకపోవడం లో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని తీవ్రమైన ఎండల మండుతున్న వేల కనీసం కులార్లు, ఫ్యాన్లు, మంచినీళ్లు కుడా ఇవ్వని నగర పాలక అధికారుల పై లబ్ధిదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొందరు అయితే సొమ్మసిల్లి పోతున్నారని, ఎవరికైనా ఏమైనా జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని దినేష్ అధికారులను ప్రశ్నించారు.

## కాశ్మీర్ లో ఉగ్ర వాదుల దాడిలో మరణించిన వారికి సిపిఎం కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి

### దాడిని తీవ్రంగా ఖండించిన సిపిఎం:కేంద్ర బీజేపీ ఉగ్ర వాదులను అరికట్టే చర్యలు చేపట్టాలి.




జనసముద్రం న్యూస్,కంచెరపాలెం,
విశాఖపట్నం,ఏప్రిల్25
సిపిఎం పార్టీ కంచరపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ కంచరపాలెం ఆఫీస్ నుండి ఊర్వశి జంక్షన్ వరకు జరిగింది. అనంతరం మీటింగ్ జరిగింది.
జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి సిపిఎం పార్టీ కంచరపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులు అర్పించింది. ఈదాడిలోవిశాఖపట్నంవాసిరిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయ్ చంద్రమౌళిచనిపోవటంఎంతోఆందోళనకలిగిస్తున్నది చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలియజేసింది.
ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. పద్మ, జోన్ కార్యదర్శి బొట్టా. ఈశ్వరమ్మ మాట్లాడుతూ
ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. ఇది పిరికి పందల చర్యగా పేర్కొన్నారు. తక్షణం కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఉగ్రవాదులు ఎంతటి వారైనా పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం ఉగ్రవాదాన్ని అరికట్టాలని డిమాండ్ చేసారు. నిత్యం వేలాదిమందితో రద్దీగా ఉండే పహాల్గావ్ పర్యాటక ప్రాంతంలో ఉగ్రవాదులు ఎలా జొరబడ్డారని నిలదీశారు. నిఘా వ్యవస్థ ఏమైనట్లు వీటన్నింటికి కేంద్ర బిజెపి ప్రభుత్వ సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. పోలీసు, రక్షణ, పారా మిలటరీ దళాలన్ని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటాయి. కానీ ఆప్రాంతంలో ఎందుకు ఈ రక్షణ దళాలు లేవు? ఇప్పటికైనా కేంద్ర బిజెపి ప్రభుత్వం కట్టుదిట్టమైన నిఘా వ్యవస్థను రక్షణ చర్యలను, ప్రజలకు భద్రతను కల్పించాలని నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని కోరారు.
జమ్మును కాశ్మీరును వేరుచేసి మరింత మతకల్లోరేపడం జరిగింది. గాని ఉగ్రవాదాన్ని అరికట్టడంలో విఫలమైంది. ఉగ్రవాదాన్ని అరికట్టడానికి అక్కడి పౌరులను పరిగణంలోకి తీసుకోకుండా తీవ్ర నిర్లక్ష్యంతో బిజెపి వ్యవహరిస్తున్నది. తన రాజకీయ స్వప్రయోజనాల కోసం మాత్రమే చేయటం వల్ల ఉగ్రవాద చర్యలు పెరుగుతున్నాయి. ఉగ్రవాదం ఏ రూపంలోఉన్నసిపిఎంపార్టీతీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఉగ్రవాదాన్ని అణిచివేయాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జోన్ నాయకులు ఓ. అప్పారావు,ఎం. ఈశ్వరరావు, ఎస్. సోమేశ్వరరావు, ఎస్.శరత్, ఎస్.శ్రావణ్, రవి,అప్పారావు,p.శారద,ఓ.విజయ,పి.మూర్తి,కె. వెంకట్రావు, కె.జనార్ధనమ్మ, సిపిఎం పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడులతో భారతదేశ సమైక్యతను దెబ్బతీయలేరు

### -మూడవరోజు సంతాప దినం కార్యక్రమంలో నివాళులర్పించిన జనసైనికులు



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 25 ( పామిడి)
జనసేనపార్టీఅధ్యక్షులుపవన్ కళ్యాణ్ పిలుపుమేరకు అనంతపురం జిల్లా అధ్యక్షులు టి సి వరుణ్ సూచనలతోగుంతకల్‌నియోజకవర్గంసమన్వయబాద్యుడు వాసగిరి మమణికంఠ సూచనల మేరకు పామిడి పట్టణంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు జమ్మూ కాశ్మీర్లో జరిగినటువంటి ఉగ్రవాదుల దాడిలో మరణించినటువంటి వారికి పామిడి మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగినది, ఈ సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ నందు మానవహారం ఏర్పాటు చేసి అనంతరం అంబేద్కర్ సర్కిల్ నుండి మైన్ బజార్ వరకు నిరసన ర్యాలీని చేపట్టడం జరిగినది, ఈ సందర్భంగా నాయకులు ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండిస్తూ పాకిస్తాన్ డౌన్ డౌన్,ఉగ్రవాదం నశించాలి,ఖబర్దార్ఉగ్రవాదులారా అనే నినాదాలతో ర్యాలీని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాయల మహేష్ ,మజ్జిగ రాజశేఖర్, జనసేన పార్టీ అధ్యక్షులు ధనుంజయ, ఉపాధ్యక్షుడు శరత్ బాబు, జి.కొట్టాల సీనియర్ నేతలు లక్ష్మన్న, చలపతి, వేణుగోపాల్, సూర్యనారాయణ,నక్కల రామాంజనేయులు,పెన్నోఓబులేసు,రామాంజనేయులు, వడ్ల జానకి రాముడు, ధనుంజయ, నక్కల నవీను, సందీప్ కుమార్, హరిబాబు, తిమ్మప్ప, జానకి రాముడు, తదితరులు పాల్గొన్నారు.